

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




4

## గ్లోబల్ హబ్‌గా.. విశాఖ మెడ్‌టెక్ జోన్

- ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశాభావం
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి సాయం అందిస్తాం
- మెడ్‌టెక్ జోన్ ప్రతినిధులతో సీఎం సమావేశం
- మరో రెండు కంపెనీలను ప్రారంభించిన చంద్రబాబు




## ఉత్తరాంధ్ర అభివృద్ధికి.. భోగాపురం కీలకం

### ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టీకరణ 2

ఉత్తరాంధ్ర అభివృద్ధికి భోగాపురం విమానాశ్రయం అత్యంత కీలకం కానుంది. ఈ ఎయిర్‌పోర్టుతో భవిష్యత్‌లో విశాఖపట్నం, విజయనగరం కలిసిపోతాయి. శ్రీకాకుళం కూడా కలిసే అవకాశముంది. ఫేజ్-1లో భోగాపురం వరకు బీచ్ రోడ్డు, ఫేజ్-2లో ఇంకో 50 కిలోమీటర్లు శ్రీకాకుళం వరకు, ఫేజ్-3లో మూలపేట పోర్టు వరకు రోడ్డు నిర్మాణం జరుగుతుంది. దీంతో మూలపేట నుంచి సమాంతర హైవే, బీచ్ రోడ్డు ఇప్పుడున్న హైవేకు అనుసంధానమైతే, మధ్యలో కొన్ని కనెక్టివిటీలు పెట్టుకుంటే పారిశ్రామికాభివృద్ధికి ఇదొక అద్భుత నగరంగా మారుతుంది. నా కలను ఇప్పుడు సాకారం చేసుకునే అవకాశం వచ్చింది.

*గురువారం విజయనగరం జిల్లా భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ నిర్మాణ పనులకు పరిశీలించిన సందర్భంలో ముఖ్యమంత్రి చంద్రబాబు.*

## భవిష్యత్ నగరంగా అమరావతి



- అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దుతాం
- పెట్టుబడులతో రండి.. భూములిస్తాం
- పరిశ్రమలకు మెరుగైన రాయితీలు కల్పిస్తాం
- మార్గదర్శకత్వం వహించండి.. దూసుకుపోదాం
- విశాఖ ఫిన్‌టెక్ హబ్‌ను అద్భుతంగా తీర్చిదిద్దుదాం
- సీఐఐ ప్రతినిధులతో భేటీలో సీఎం చంద్రబాబు

5



3

## రెడ్ కార్పెట్లు వద్దు.. బాధ్యతగా పనిచేయండి

- ఉత్తరాంధ్ర అభివృద్ధిపై దృష్టిసారించాలి
- బీచ్‌కారిడార్, మెడ్‌టెక్ జోన్ అభివృద్ధికి ప్రణాళికలు
- రైల్వేజోన్‌కు స్థలం ఇచ్చి పనులు పూర్తిచేయాలి
- మెట్రో ప్రాజెక్టును పట్టాలెక్కించాలి
- చోడవరం -మాడుగుల సెజ్‌కు భూమి సేకరించాలి
- పోలవరంతో విశాఖ తాగునీటికి పరిష్కారం
- భూకబ్జాలపై కఠినంగా వ్యవహరించండి
- చోడవరం-మాడుగుల మధ్యలో సెజ్‌కు భూసేకరణ
- పాలన పరుగులు..అధికారులు వేగం అందుకోవాలి
- ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులపై సమీక్షలో సీఎం చంద్రబాబు

"ప్రజలు కూటమిపై అనేక ఆశలు పెట్టుకున్నారు. మళ్లీ 1995 నాటి సీఎం అని ప్రకటించాను. పాలన పరుగులు పెట్టాలి. అధికార యంత్రాంగం బాధ్యతతో పనిచేయాలి. నన్ను సంతోష పరిచే విధంగా అధికారులు వ్యవహరించవద్దు. ప్రజలకు మేలు చేసేలా పనిచేయండి.రెడ్ కార్పెట్లు వద్దు.. మాది సింపుల్ గవర్నమెంట్. ఎఫెక్టివ్ గవర్నెన్స్ మా విధానం."

## అభివృద్ధి చేసి.. రుణం తీర్చుకుంటా

ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తైతే ప్రతి ఎకరాకు సాగునీరు: ముఖ్యమంత్రి చంద్రబాబు 6

## నెలరోజుల పాలనలో బాబు మార్క్! 7



## విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఉండదు

స్పష్టం చేసిన కేంద్రమంత్రి కుమారస్వామి

5



## రేషన్ దందాలో 5గురు ఐపీఎస్‌లు

విచారణ తరువాత చర్యలు ఉంటాయన్న మంత్రి నాదెండ్ల

13



## సహకార వ్యవస్థ సమగ్రాభివృద్ధే లక్ష్యం

పారదర్శక సేవలతో రైతులకు మరింత చేరువ: మంత్రి అచ్చెన్న

13



## ప్రజలకు.. జవాబుదారీగా ఉండాలి

అధికారులతో సమీక్షలో మంత్రి డోలా ఆదేశం

11



8

## సామాన్యులకు అండగా..

- అప్రతిహతంగా లోకేష్ 'ప్రజాదర్బార్'
- 16వ రోజూ పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలు
- ప్రతి ఒక్కరి కష్టాన్ని వింటూ యువనేత భరోసా

సామాన్య ప్రజానీకం పడుతున్న కష్టాలు, వారి సమస్యల పరిష్కారం కోసం విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్‌కు విశేష స్పందన లభిస్తోంది. ఉండవల్లి నివాసంలో గురువారం 16వ రోజు ప్రజాదర్బార్‌కు మంగళగిరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చారు.

## రూ.4,976 కోట్లతో గ్రామీణ రోడ్లకు మహర్దశ

- 7,213 కిలోమీటర్ల మేర నిర్మాణానికి ప్రణాళిక
- 250కి మించి జనాభా ఉన్న గ్రామానికి అనుసంధానం
- మ్యాచింగ్ గ్రాంట్ తగ్గించేలా కేంద్రంతో మాట్లాడతాం
- ఏఐఐబీ, పీఆర్ అధికారులతో సమీక్షలో పవన్‌కళ్యాణ్



11

చైతన్యరథం

# ఉత్తరాంధ్ర అభివృద్ధికి 'భోగాపురం' కీలకం

## ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టీకరణ

- ❑ ఎయిర్‌పోర్టు నిర్మాణంతో కలిసిపోనున్న విశాఖపట్నం, విజయనగరం
- ❑ 2026 జూన్ నాటికి గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ పూర్తి
- ❑ ఫేజ్-1లో భోగాపురం వరకు బీచ్ రోడ్డు, ఫేజ్-2లో శ్రీకాకుళం, ఫేజ్-3లో మూలపేట పోర్టు వరకు రోడ్డు నిర్మాణం
- ❑ ఎకనమిక్ హబ్‌గా, పారిశ్రామిక నగరంగా మారనున్న భోగాపురం
- ❑ 45 లక్షల ప్రయాణికులకు సేవలు అందించేలా ఎయిర్‌పోర్టు ప్రారంభం
- ❑ భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులను పరిశీలించిన ముఖ్యమంత్రి
- ❑ నిర్మాణ పనులపై ప్రజెంటేషన్ ఇచ్చిన జీఎంఆర్ ప్రతినిధులు





భోగాపురం, విజయనగరం(చైతన్యరథం): ఉత్తరాంధ్ర అభివృద్ధికి భోగాపురం విమానాశ్రయం అత్యంత కీలకం కానుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ ఎయిర్‌పోర్టుతో భవిష్యత్‌లో విశాఖపట్నం, విజయనగరం కలిసిపోతాయి.. ఇక్కడ నుంచి శ్రీకాకుళం కూడా కలిసే అవకాశం ఉందన్నారు. అటు శ్రీకాకుళం 50 కిలోమీటర్లు, ఇటు విశాఖపట్నం 50 కిలోమీటర్లు..మధ్యలో ఈ ఎయిర్‌పోర్టు వస్తోందన్నారు. ఫేజ్-1లో భోగాపురం వరకు బీచ్ రోడ్డు, ఫేజ్-2లో ఇంకో 50 కిలోమీటర్లు శ్రీకాకుళం వరకు, ఫేజ్-3లో మూలపేట పోర్టు వరకు రోడ్డు నిర్మాణం జరుగుతుంది. దీంతో మూలపేట నుంచి సమాంతర హైవే, బీచ్ రోడ్డు ఇప్పుడున్న హైవేకు అనుసంధానమైతే, మధ్యలో కొన్ని కనెక్టివిటీలు పెట్టుకుంటే పారిశ్రామికాభివృద్ధికి ఇదొక అద్భుత నగరంగా మారుతుంది. మరే నగరం, ప్రాంతం కూడా దీనికి సాటిరావు. ఎప్పట్నుంచో చెబుతున్నా.. ఇదే నా కల. దానిని ఇప్పుడు సాకారం చేసుకునే అవకాశం వచ్చిందన్నారు. విజయనగరం జిల్లా భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ నిర్మాణ పనులకు గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు. ఎయిర్‌పోర్టు నిర్మాణ సంస్థ జీఎంఆర్ ప్రతినిధులు ఈ సందర్భంగా నిర్మాణపనులపై ముఖ్యమంత్రికి ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడారు.

### రూ.4,700 కోట్లతో ఫేజ్-1 ప్రారంభం

ఈ ఎయిర్‌పోర్టును చూస్తే.. 2015, మే 20న రాష్ట్రంలోని అప్పటి టీడీపీ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. 2016, అక్టోబర్ 7న కేంద్ర ప్రభుత్వం కూడా ఆమోదం తెలిపింది. దీనికి అప్పట్లో 2,700 ఎకరాలు కావాలని అనుకున్నాం. 2,700 ఎకరాలు సేకరించాం. 2023 నాటికి ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అయితే వైసీపీ అధికారంలోకి రావటంతో మొత్తం నాశనం చేశారు. మొత్తం ప్రాజెక్టుతో ఆటలాడుకున్నారు. ఇప్పుడు పరిస్థితి మొదటికి వచ్చింది. ఒక 500 ఎకరాలు తీసుకోవడం, లేనిపోని సమస్యలు సృష్టించారు. శంకుస్థాపన చేసిన దానికి మళ్లీ శంకుస్థాపన చేశారు. మొత్తానికి వారి పిల్ల చేష్టలు, పిచ్చి చేష్టలతో ప్రాజెక్టును అతలాకుతలం చేశారు.

నేటివరకు 31.8 శాతం పనులు పూర్తయ్యాయి. నేను ఎయిర్ పోర్టు నిర్మాణ పనులపై సమీక్ష చేశాను. యాదృచ్ఛికంగా ఉత్తరాంధ్ర బిడ్డ రామ్మోహన్ నాయుడు కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రిగా ఉన్నారు. ఈ ప్రాజెక్టు కట్టేవాళ్లు, డెవలపర్ కూడా ఉత్తరాంధ్ర వాళ్లే. ఈ ప్రాంతం అభివృద్ధి ధ్యేయంగా ఇద్దరూ కలిసి దీనిని వేగంగా పూర్తి చేయాల్సి ఉంది. ప్రస్తుతం విశాఖపట్నం ఎయిర్‌పోర్టు ఏడాదికి 28 లక్షల మిలియన్ ప్రయాణికులకు సేవలు అందిస్తోంది.

భోగాపురం ఎయిర్‌పోర్టు 45 లక్షల ప్రయాణికులకు సేవలు అందించేలా స్టార్ట్ అవుతుంది. రూ.4,700 కోట్లతో ఫేజ్-1 ప్రారంభిస్తున్నారు. 2200 ఎకరాలు ఎయిర్‌పోర్టు ఆధీనంలో ఉన్నాయి. మరో 500 ఎకరాలు కూడా ఇవ్వడానికి ఆమోదం తెలుపుతున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు.

### ఎకనమిక్ హబ్‌గా భోగాపురం

భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రణాళికపై స్పష్టమైన యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలి. ఎన్ని ఉద్యోగాలు కల్పిస్తారు.. ఏ యాక్టివిటీస్ తీసుకొస్తారు.. ఎలా అభివృద్ధి చేస్తారనే దానిపై నిర్మాణసంస్థ నుండి నివేదిక కోరాం. ఈ ఎయిర్‌పోర్టు పూర్తయితే ఒడిశాలోని రాయగఢ్, కోరాపుట్, మల్కన్‌గిరి, మన రాష్ట్రంలోని ఈస్ట్‌గోదావరి, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి ప్రాంతాలకు అనుసంధానం ఏర్పడుతుంది. సమీక్ష సందర్భంగా కొన్ని చిన్న చిన్న సమస్యలను కూడా మా దృష్టికి తీసుకొచ్చారు. ఒకటి నేషనల్ హైవే నుంచి 6 కిలోమీటర్ల మేర రోడ్ కనెక్టివిటీ, పాత నేషనల్ హైవేలో 12 చోట్ల కనెక్టివిటీ, జంక్షన్లను అభివృద్ధి చేయాలి. ఏ ఎయిర్‌పోర్టుకైనా కనెక్టివిటీ చాలా ముఖ్యం. హైదరాబాద్‌కు ఔటర్ రింగ్ రోడ్డు తీసుకొచ్చాం. ఔటర్ రింగ్ రోడ్డు వల్ల ఎక్కడ నుంచి బయలుదేరినా నేరుగా విమానాశ్రయానికి చేరుకోవచ్చు. ఈ భోగాపురం ఎయిర్‌పోర్టును కూడా అదేవిధంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. దీంతో ఈ ప్రాంతం ఒక ఎకనామిక్ హబ్ గా తయారవుతుంది. ఇక్కడి యువత ఉద్యోగాల కోసం వేరే ప్రాంతాలకు వెళ్లే పరిస్థితులు రావు. గతంలో అలాంటి ప్రాజెక్టులు చాలా చేశామని సీఎం చంద్రబాబు అన్నారు.

### ఉత్తరాంధ్ర రుణం తీర్చుకుంటాం

ఈ రోజు నేను ఇక్కడకు ప్రధానంగా వచ్చింది కూడా ఇక్కడి ప్రజలకు ఒక సందేశం ఇవ్వాలనే. మా ఎన్డీఏ కూటమికి ఉత్తరాంధ్ర ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఓట్ల వర్షం కురిపించారు. రాష్ట్రమంతా సునామీ, ఆ సునామీలో నెంబర్ వన్ ఉత్తరాంధ్ర. ఎప్పుడూ కూడా ఓట్లు వేసిన వర్గాలను, ప్రాంతాలను మర్చిపోవడం సబబు కాదు. అందరికీ న్యాయం చేస్తాం కానీ ఉత్తరాంధ్రకు అదనంగా చేయాల్సి ఉంది. ఆ నమ్మకం కూడా ఇక్కడి ప్రజలు మామీద పెట్టుకున్నారు. నా పర్యటనల షెడ్యూల్ కూడా మీరు చూస్తే జిల్లాల పర్యటనలో మొదటగా ఉత్తరాంధ్రకే వచ్చాను. తర్వాత రాయలసీమకు వెళ్తున్నాను.

నేను మీ అందరికీ హామీ ఇస్తున్నాను. నిర్మాణసంస్థ 2026 జూన్ నాటికి పూర్తి చేస్తామంటున్నారు. నేను ఇంకా ముందే పూర్తి చేయమంటున్నాను. అందుకు పూర్తిగా సహకరిస్తాం. ఈ ప్రాజెక్టును పరిగెత్తిస్తాం. రామ్మోహన్ నాయుడికి చెప్పాను.. నేను పోలవరాన్ని ఎలా అయితే రెగ్యులర్‌గా సమీక్షిస్తానో, మీరు కూడా అలా చేయమని కోరాను. అన్నీ సిద్ధంగా ఉన్నాయి.. దీనిని పూర్తి చేసే బాధ్యత తీసుకోవాలి. విమానాయానశాఖ మంత్రిగా మీ అనుభవం కూడా ఉపయోగపడుతుంది. అన్ని ఎయిర్‌పోర్టులను చూసినతర్వాత యూజర్స్ ఫ్రెండ్లీ, లేటెస్ట్



టెక్నాలజీస్‌తో ఒక మోస్ట్ మోడరన్ ఎయిర్‌పోర్టు.. విశాఖపట్నానికి రావాలి.. అందుకు అనుగుణంగా పనిచేయాలని కోరినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు.

### ఇది ప్రారంభం మాత్రమే..

మొదట ఎయిర్‌పోర్టును జీఎంఆర్ సంస్థకు ఇచ్చినప్పుడు చాలా పరీక్షలు చేశాను. 20-30 నమూనాలు తయారు చేశారు. అప్పుడే దేశంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టులు వచ్చాయి. హైదరాబాద్‌తో ప్రారంభమైన తర్వాత ఈ సంస్థ అభివృద్ధి చెందింది..తద్వారా దేశం అభివృద్ధి చెందింది. అభివృద్ధికి మూలకంగా, గ్రోత్ ఇంజన్‌గా విమానాశ్రయాల డెవలప్ రూల్ తయారైంది. అవసరమైతే మళ్లీ వస్తాను. భోగాపురం ఎయిర్‌పోర్టుకు సమాంతరంగా రాష్ట్రంలో మరో 5-6 ఎయిర్‌పోర్టులు వస్తాయి. కుప్పం, దగదర్తి, నాగార్జునసాగర్ అలాగే మూలపేట కూడా ఆలోచిస్తున్నాం. ఇది ప్రారంభం మాత్రమే.. విశాఖపట్నం రుణం తీర్చుకుంటాం. వీళ్ల చూపించిన అభిమానానికి ఎన్ని సమస్యలున్నా సపోర్ట్‌గా ఉంటాం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కి కూడా పూర్తి సపోర్ట్‌గా ఉండే ప్రాంతమిది. అందుకే టీడీపీ, బీజేపీ, జనసేన కలిసిన తర్వాత ఒక సునామీ సృష్టించారు. చారిత్రాత్మక విజయం లభించింది. చాలా సంతోషంగా ఉందని చంద్రబాబు అన్నారు.

## రాష్ట్ర పునర్నిర్మాణ యజ్ఞానికి అందరూ మద్దతివ్వాలి

**- సీఎం చంద్రబాబు పిలుపు**

అమరావతి: ఏపీ పునర్నిర్మాణం కోసం ఓ లక్ష్యంతో పని చేస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్(ట్విటర్) వేదికగా పోస్టు చేశారు. గత ప్రభుత్వం నిర్వాకాలు ఇప్పుడు పెద్ద సవాల్‌గా మారాయి. రాష్ట్ర పునర్నిర్మాణ యజ్ఞంలో అందరి మద్దతు అవసరం. ముఖ్యంగా పౌరులకు సమాచారం అందించడంలో కీలక పాత్ర పోషించే మీడియా సహకారం అవసరం. బుధవారం జరిపిన బీపీసీఎల్, విన్‌ఫాస్ట్ సమావేశాల కారణంగా ఉపాధి కల్పనకు బీజం పడనుంది. పెద్దఎత్తున పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన సాధ్యమవుతుంది. గత ఐదేళ్ల విధ్వంసంలో పెట్టుబడిదారులు విశ్వాసం కోల్పోయారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ఇది ప్రభావం చూపింది. ఇప్పుడు పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పొందడం చాలా కీలకం. పెట్టుబడిదారులకు మన రాష్ట్రం సురక్షితమైన గమ్యస్థానమని భరోసా ఇవ్వాలి. దేశంలోనే నంబర్ 1 రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కలసికట్టుగా కృషి చేస్తామని చంద్రబాబు తెలిపారు.



# రెడ్ కార్పెట్లు వద్దు..బాధ్యతగా పనిచేయండి

- ఉత్తరాంధ్ర అభివృద్ధిపై దృష్టిసారించాలి
- బీచ్‌కారిడార్, మెడ్‌టెక్ జోన్ అభివృద్ధికి ప్రణాళికలు
- రైల్వేజోన్‌కు స్థలం ఇచ్చి పనులు పూర్తిచేయాలి
- మెట్రో ప్రాజెక్టును పట్టాలెక్కించాలి
- చోడవరం-మాడుగుల సెజ్‌కు భూమి సేకరించాలి
- పోలవరంతో విశాఖ తాగునీటికి పరిష్కారం
- భూకబ్జాలపై కఠినంగా వ్యవహరించండి
- చోడవరం-మాడుగుల మధ్యలో సెజ్‌కు భూసేకరణ
- పాలన పరుగులు.. అధికారులు వేగం అందుకోవాలి
- ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులపై సమీక్షలో సీఎం చంద్రబాబు




*విశాఖపట్నం:* సీఎం చంద్రబాబు గురువారం అనకాపల్లి, విజయనగరం, విశాఖ జిల్లా ల్లో పర్యటిం చారు. పోలవరం ఎడమ కాలువ, భోగాపురం ఎయిర్ పోర్ట్, మెడ్‌టెక్ జోన్‌ను పరిశీలించారు. అనంతరం జిల్లాలోని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టుల స్థితిగతులపై ఎయిర్ పోర్టులో ఆయా శాఖల ముఖ్యకార్యదర్శులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులతో సమీక్షించారు. సమీక్షలో ఆయా అంశాలను ప్రస్తావిస్తూ ప్రభుత్వ విధానాన్ని వివరించారు.

### సింపుల్ గవర్నమెంట్...ఎఫెక్టివ్ గవర్నెన్స్

ప్రజలు కూటమిపై అనేక ఆశలు పెట్టుకున్నారు. మళ్లీ 1995 నాటి సీఎం అని ప్రకటించాను. పాలన పరుగులు పెట్టాలి. అధికార యంత్రాంగం బాధ్యతతో పనిచేయాలని సూచించారు. నన్ను సంతోష పరిచే విధంగా అధికారులు వ్యవహరించవద్దు.. ప్రజలకు మేలు చేసేలా పనిచేయండి..రెడ్ కార్పెట్లు వద్దు.. మాది సింపుల్ గవర్నమెంట్...ఎఫెక్టివ్ గవర్నెన్స్ తమ విధానం.

### ఐదేళ్లలో ఉత్తరాంధ్రకు తీవ్రనష్టం

గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో ఉత్తరాంధ్రకు తీవ్ర నష్టం జరిగింది. ఉత్తరాంధ్రలో తాగునీటి ప్రాజె క్టులు అన్నీ మూలనపడ్డాయి. పుష్కర లిఫ్ట్ నుంచి అనకాపల్లికి నీరు తేవాలి అంటే రూ.800 కోట్లు ఖర్చుపెట్టాలి. ఇది పూర్తి అయితే 2 లక్షల ఎకరాలకు నీరు వస్తుంది.

### 2026 నాటికి భోగాపురం ఎయిర్‌పోర్ట్ పూర్తి

విశాఖపట్టణానికి కూటమి రుణపడి ఉంది. విశాఖ అంటే హుద్ హుద్ ముందు ...హుద్ హుద్ తరువాత అనే విధంగా మార్చాం. ఆ సమయంలోనే కొత్త ఎయిర్ పోర్టు గురించి ఆలోచన చేశాం. భోగాపురం ఎయిర్ పోర్ట్ తెచ్చాం. 2026 నాటికి భోగాపురం ఎయిర్ పోర్ట్ పూర్తి చేస్తాం. మరో 500 ఎకరాలు కూడా ఇచ్చి అభివృద్ధి చేస్తాం. ఎయిర్ పోర్ట్‌కు అనుబంధంగా ఉండే రోడ్లను అభివృద్ధి చేయాలి. 12 జంక్షన్ల వద్ద ఉన్న సమస్యను పరిష్కరించాలి. స్టేట్ హైవేకు కూడా ఎయిర్ పోర్టుతో కనెక్టివిటీ పెంచాలి.

### బీచ్‌కారిడార్, మెడ్‌టెక్ జోన్ అభివృద్ధి

విశాఖ నుంచి భోగాపురం వరకు వయా భీమిలి మీదుగా బీచ్ కారిడార్ అభివృద్ధి చేయాలి. రానున్న రోజుల్లో ఇవన్నీ చేపట్టి పూర్తి చేయాలి. మెడ్‌టెక్ జోన్‌ను మరింత అభివృద్ధి చేయాలి. దీనిపై ప్రణాళిక సిద్ధం చేయాలని కూడా ఆదేశించాను. బీచ్ రోడ్‌ను శ్రీకాకుళం వరకు తీసుకుపోవాలి. మూలపేట వరకు రోడ్లను విస్తరించాలి.

### మెట్రో ప్రాజెక్టును పట్టాలు ఎక్కించాలి

మెట్రో ప్రాజెక్టును మళ్లీ పట్టాలు ఎక్కించాలి. నాడు స్థలం ఇచ్చిన దగ్గరే ట్రైబల్ యూనివర్సిటీ మొదలు పెడతాం. రైల్వే జోన్‌కు అవసరమైన ల్యాండ్ ఇవ్వలేదనే వివాదం ఉంది. వాళ్లకు ఆమోద యోగ్యమైన స్థలం ఇచ్చి రైల్వేజోన్ పనులు పూర్తిచేయాలి. పంచ గ్రామాల సమస్యను, టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందజేయాలి.

### పత్రికా కార్యాలయం దగ్గర నిరసనలపై స్పందన

తప్పు చేసిన వారి ఆఫీసుల వద్ద నిరసనలు అవసరం లేదు. చట్ట ప్రకారం మనం ముందుకు వెళదాం. విశాఖ పోర్టులో పొల్యూషన్‌ను తగ్గించాలి. దీనిపై ప్రత్యేక ప్రణాళిక అమలు చేయాలి. ఎన్‌టీపీసీ పవర్ స్టేషన్‌ను గ్రీన్ పవర్ స్టేషన్‌గా చేసేందుకు ముందుకు వచ్చారు. దీనిపై ఇప్పటికే చర్చలు జరిపాం.

### పోలవరం నీరు వస్తే తాగునీటికి పరిష్కారం

గంజాయి విషయంలో చిన్న పొరపాటు కూడా జరగకూడదు. గంజాయిని పూర్తిగా నిర్మూలించాలి. విశాఖలో మంచి తాగునీటిని అందించాలి. నేరుగా ట్యాప్ నీరు తాగే పరిస్థితి రానున్న రోజుల్లో రావాలి. ఆ స్థాయిలో నీటి శుద్ధి జరగాలి. పోలవరం నీరు వస్తే విశాఖకు తాగునీటి సమస్య పరిష్కారం అవుతుంది.

### కబ్జాచేసిన భూములు వెనక్కు ఇప్పించాలి

సింహాచలం భూముల్లో చాలా మంది ఇళ్లు కట్టుకు న్నారు. అన్నీ పరిశీలించి వాళ్లకు అనుమతులు ఇవ్వండి. ఇలాంటి చోట కొంచెం హ్యూమన్ యాంగిల్‌తో నిర్ణయాలు తీసుకోండి. విశాఖలో పెద్దఎత్తున భూ ఆక్రమణలు జరిగాయి. బలవంతంగా భూములు తీసుకున్న వారి నుంచి మళ్లీ స్థలాలు వెనక్కి ఇప్పించాలి. భూ కబ్జాలు చేసే వారిపై కఠినంగా వ్యవహరించండి. ఇవన్నీ రానున్న రోజుల్లో ఒక్కొక్కటిగా జరగాలి. ప్రతి అధికారి బాధ్యతగా...జవాబుదారీగా ఉండాలి.

### చోడవరం-మాడుగుల మధ్యలో సెజ్

ప్రభుత్వ పాలన ఇకపై పరుగులు పెడుతుంది. అధికారులు కూడా ఆ స్పీడుకు సిద్ధం కావాలి. వాలంటీర్లు లేకపోతే పింఛన్లు ఇవ్వలేరు అన్నారు. కానీ సచివాలయ ఉద్యోగులతో పంపిణీ చేశాం. చోడవరం-మాడుగుల మధ్యలో సెజ్ తీసుకువస్తాం. అవసరమైన భూము లపై పరిశీలించి రిపోర్ట్ ఇవ్వాలి.

### అభివృద్ధి చేసి సంక్షేమం అందించాలి

13.5 శాతం నుంచి 10.3 శాతానికి గ్రోత్ రేట్ పడిపోయింది. దీని వల్ల ఒక శాతానికి రూ.15 వేల కోట్ల చొప్పున రూ.45 వేల కోట్ల రెవెన్యూ జనరేషన్ తగ్గిపోయింది. ఆ డబ్బు వచ్చి ఉంటే ఈ ఇబ్బందులు ఉండేవి కావు. అందుకే అభివృద్ధికి, సంక్షేమానికి సంబంధం ఉంది. అభివృద్ధి చేస్తే సంపద వస్తుంది...ఆ సంపదతో మళ్లీ సంక్షేమం అందించేలా ఉండాలి.

### రైట్ మ్యాన్..రైట్ ప్లేస్‌పై దృష్టిపెట్టా

రాష్ట్రంలో ఎకనమిక్ యాక్టివిటీ ఆగిపోయింది. ఇప్పుడు అన్నీ మొదలు కావాలి. ఇప్పుడు ప్రజల్లో పెద్ద రిలీఫ్ కనిపిస్తోంది. రైట్ మ్యాన్.. రైట్ ప్లేస్‌లో పెట్టడంపై దృష్టిపెట్టాను. మొన్నటి ఎమ్మెల్యే అభ్యర్థుల విషయంలో రైట్ మ్యాన్ రైట్ ప్లేస్ అయింది. ఇప్పుడు అధికారులను కూడా రైట్ మ్యాన్ రైట్ ప్లేస్‌లో ఉంచాలి.







### వైద్య పరికరాల తయారీలో..

# గ్లోబల్ హబ్‌గా విశాఖ మెడ్‌టెక్ జోన్

## ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశాభావం

- గత ప్రభుత్వం సహాయ నిరాకరణ చేసినా మెడ్‌టెక్ జోన్ నిలబడగలిగింది
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి సాయం అందిస్తాం
- మెడ్‌టెక్ జోన్ ప్రతినిధులతో సీఎం సమావేశం
- మరో రెండు కంపెనీలను ప్రారంభించిన చంద్రబాబు





విశాఖపట్నం (చైతన్యరథం): వైద్యపరికరాల తయారీలో గ్లోబల్‌హబ్‌గా విశాఖపట్నం మెడ్‌టెక్ జోన్ తయారవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపీని వైద్య రంగంలో మొదటి స్థానంలో నిలపాలన్న ఉద్దేశంతోనే తమ హయాంలో మెడ్‌టెక్ జోన్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. మెడ్ టెక్ జోన్ ప్రతినిధులు, సిబ్బందితో గురువారం చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మెడ్‌టెక్ జోన్‌లో మరో రెండు కంపెనీలను ఆయన ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ...గతంలో వైద్య పరికాల కోసం మెడ్‌టెక్ జోన్ ఏర్పాటు చేయాలన్న ఆలోచన వచ్చినప్పుడు ఇది అసాధ్యం అని చాలా మంది అన్నారన్నారు. కానీ ఇప్పుడు మెడ్‌టెక్ జోన్ సాధిస్తున్న విజయాలను చూస్తే చాలా ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలో 2019లో ప్రభుత్వం మారడంతో కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయి, దీంతో పెట్టుబడులు పెట్టేందుకు కూడా చాలా మంది ఆసక్తి చూపలేదు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పట్టుదలతో సంస్థ ప్రతినిధులు దీనిని ముందుకు నడిపించారు. అందుకు యాజమాన్యాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. ఉమ్మడి రాష్ట్రంలో 1999లో నేను రెండోసారి ముఖ్యమంత్రి అయ్యాక బయోటెక్నాలజీ రంగం అభివృద్ధికి శ్రీకారం చుట్టాను. హైదరాబాద్‌లో బయో టెక్నాలజీ పార్క్‌కి 2 వేల ఎకరాల భూమి కేటాయించాను. ఇప్పుడు అక్కడ 700 విభాగాల్లో 30 వేల మంది పని చేస్తున్నారు. భారత్ బయోటెక్ సంస్థ తయారు చేసిన వ్యాక్సిన్‌తో కరోనా మహమ్మారి బారి నుండి దేశాన్ని కాపాడుకోగలిగాం. అక్కడ తయారైన వ్యాక్సిన్ ను మన ప్రధాన మంత్రి మోదీ ఇతర దేశాలకు సైతం అందించారు. విభజిత ఆంధ్రలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక విశాఖలో శర్మ నాయకత్వంలో మెడ్‌టెక్ జోన్ ఏర్పాటుకు ముందుకొచ్చాం. కోవిడ్ సమయంలో ఇక్కడి నుండి వెంటిలేటర్లు, ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు, మొబైల్ కంటెయినర్ యూనిట్, ఐ ల్యాబ్, ఆర్టీపీసీఆర్ తయారయ్యాయి. రోజుకు 100 వెంటిలేటర్లు ఇక్కడ తయారవుతున్నాయి. ఇతర రకాల మెడికల్ సామాగ్రిని అందించి కోట్లాది మంది ప్రజల ప్రాణాలు కాపాడారు. ఈ ఫలితాలను చూసి తాను చాలా సంతోషించానని చంద్రబాబు అన్నారు.

### అన్ని విధాలా సహకరిస్తాం

275 ఎకరాల విస్తీర్ణంలో 140కి పైగా కంపెనీలు ఇక్కడ పని చేస్తూ 10 వేల కోట్ల రూపాయల టర్నోవర్ జరుగుతోంది. 6 వేల మంది ఉపాధి పొందుతున్నారు. కోవిడ్ సమయంలో 20 రాష్ట్రాల వారు ఇక్కడ తయారైన సామాగ్రినే వినియోగించినప్పటికీ ఏపీలో మాత్రం గత ప్రభుత్వం కొనుగోలు చేయలేదు. రానున్న రోజుల్లో భోగాపురం విమానాశ్రయం కూడా అందుబాటులోకి వస్తుంది. విశాఖపట్నం నా మనసుకు ఎంతో దగ్గరైన నగరం. ఇక్కడి ప్రజలు చాలా తెలివైన వారు, మంచి స్వభావం కలవారు. 2014లో హుద్‌హుద్ తుఫాన్ సంభవించినప్పుడు సుమారు 10 రోజులు ఇక్కడే ఉండి నగరాన్ని మళ్లీ యథాస్థితికి తీసుకొచ్చిన తర్వాతే ఇక్కడి నుండి వెళ్లాను. ఆ కృతజ్ఞతగానే 2019 ఎన్నికల్లో విశాఖ పరిధిలో 4 స్థానాల్లోనూ మా పార్టీ అభ్యర్థులను ప్రజలు గెలిపించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూడా కూటమి అభ్యర్థులకు భారీ విజయాన్ని అందించారు. స్థానిక ఎంపీకి 5 లక్షలకు పైగా మెజారిటీ వచ్చింది. గాజువాకలో 95 వేలు, భీమిలిలో 94 వేల ఓట్ల మెజారిటీతో ఎమ్మెల్యేలను గెలిపించారు. గెలిచిన ప్రతి అభ్యర్థీ భారీ మెజారిటీతో గెలిచారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక పోలవరం, అమరావతి సందర్శించిన తర్వాత మొదటి సారి విశాఖపట్నం వచ్చాను. మెడ్‌టెక్ జోన్ కు అన్నివిధాలా సాయం అందించడానికి మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి సహకారం అందిస్తామని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు.

మెడ్‌టెక్ జోన్ పరిశీలన కార్యక్రమంలో ముఖ్యమంత్రి వెంట శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, విశాఖ, అనకాపల్లి ఎంపీలు శ్రీభరత్, సీఎం రమేష్, రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, తదితరులు ఉన్నారు.











# భవిష్యత్ నగరంగా అమరావతి

- అత్యుత్తమంగా తీర్చిదిద్దుతాం
- పెట్టుబడులతో రండి..భూములిస్తాం
- పరిశ్రమలకు మెరుగైన రాయితీలు కల్పిస్తాం
- మార్గదర్శకత్వం వహించండి.. దూసుకుపోదాం
- పేదరికం లేని సమాజాన్ని కలిసి నిర్మిద్దాం
- విశాఖ ఫిన్‌టెక్ హబ్‌ను అద్భుతంగా తీర్చిదిద్దుదాం
- వ్యవసాయరంగంలో కలిసి పనిచేద్దాం.. ప్రగతిసాధిద్దాం
- ఏ దేశంలో అయినా పనిచేసే సత్తా తెలుగువారిది
- సంస్కరణలు ప్రజలకు మంచి చేస్తాయని వెల్లడి
- రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములుకండి
- సీఐఐ యూనివర్సిటీని ప్రారంభించండి
- పీ4 పాలసీ కోసం పనిచేద్దాం.. అవకాశాలు సృష్టిద్దాం
- మళ్లీ ఈ ఏడాదిలోనే విశాఖలోనే భేటీ అవుదాం
- సీఐఐ ప్రతినిధులతో భేటీలో సీఎం చంద్రబాబు




"వినూత్న ఆలోచనలతో అమరావతికి పెట్టుబడులతో రండి. మీ సంస్థల ప్రధాన కార్యాలయాలు ఇక్కడ నెలకొల్పండి. మీకు భూములిచ్చే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుం టుంది. వసతులు కల్పిస్తాం. నాలెడ్జ్ ఎకానమీ, పబ్లిక్ పాలసీ క్రియేషన్ హబ్‌గా అమరావతి మారనుంది. అమరావతి భవిష్యత్ నగరంగా రూపుదిద్దుకోబోతుంది. త్వరలో అమరావతిని మేం అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దుతాం. పేదరికం లేని సమాజం కోసం,యువతకు ఉపాధి అవకాశాల కోసం మాకు మార్గదర్శకత్వం వహించండి..ముందుకు దూసుకెళదాం" అని సీఎం చంద్రబాబు సీఐఐ ప్రతినిధులతో భేటీలో పిలుపునిచ్చారు.

విశాఖపట్నం: ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖపట్నంలో సీఐఐ ప్రతినిధులతో గురు వారం వర్చువల్‌గా భేటీ అయ్యారు. రాష్ట్రంలోని వనరులు, అవకాశాల గురించి వివరిస్తూ సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని అందుకు ప్రభుత్వం తరఫున అవసరమైన సాయం చేస్తామని వెల్లడించారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించే క్రమంలో పరిశ్రమ లకు మెరుగైన రాయితీలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. పేదరికం లేని సమాజ స్థాపనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. సంస్కరణలు రాజకీయంగా నష్టం చేకూర్చినా ప్రజలకు మంచి చేస్తాయని కొన్ని ఘటనలను కూలంకషంగా వివరించారు.

### పేదరిక నిర్మూలనకు కృషి చేద్దాం

పబ్లిక్ పాలసీలను నేను బలంగా విశ్వసిస్తాను. ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వచ్చింది. సంక్షేమం అనేది పేదరికాన్ని పారద్రోలే విధంగా ఉండాలి. పేదరికం పోగొట్టేం దుకు మనం ఏదైనా చేద్దాం. ఆర్థిక సంస్కరణల తర్వాత ఈరోజు మీ సమక్షంలో పబ్లిక్, ప్రైవేట్ పీపుల్స్ పార్టనర్‌షిప్ (పీ4) పాలసీని ప్రవేశపెట్టబోతున్నాను. అందరూ బాగా పని చేస్తున్నారు. పీపుల్ అంటే కేపిటల్.. ఇతర అంశాలు కేపిటల్‌కు అదనం. షార్ట్, మీడియం, లాంగ్ టర్మ్ ప్రణాళికలు ఉన్నాయి. ప్రభుత్వ కార్యక్రమాలు ఎలా నిర్వహిస్తే బాగుంటుందో మీరు చెప్పాలి. మీరు మాకు మార్గదర్శకత్వం వహించండి. అవకాశాలు సృష్టించుకుని ముందుకెళదాం. పేదరికం లేని దేశాన్ని ఎలా నిర్మించాలనే దాని గురించి ఆలోచిద్దాం. జీరో పావర్టీ స్టేట్, జీరో పావర్టీ విలేజ్, జీరో పావర్టీ లోకాలిటీ మన లక్ష్యం కావాలి. ఆ రోజు కోసం అందరం కలిసి పనిచేద్దాం.

### వ్యవసాయ రంగంలో కలిసి పనిచేద్దాం

వ్యవసాయ రంగం అనేది చాలా ముఖ్యమైన అంశం. అధునాతన వ్యవసాయ పద్ధతు లను, డ్రోన్ సాంకేతికతను వినియోగించుకుని పూర్తిస్థాయిలో ప్రగతిని సాధించలేకపోతు న్నారు. ఈ అంశంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆక్వా కల్చర్, హార్టికల్చర్ హబ్‌గా ఏపీకి మంచి పేరుంది. ఫార్మా ప్రొడక్షన్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలతో వీటిని అనుసంధానం చేయాలి. వీటి కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించి పలు కార్యక్ర మాలు అమలు చేస్తోంది. సులభతర వ్యవసాయం అనేది నా విధానం. నా దృష్టంతా వ్యవసాయ రంగం అభివృద్ధి పైనే. మీకు ఆసక్తి ఉంటే కలిసి పనిచేద్దాం. ప్రగతి సాధిద్దాం.

### 4,5 నెలల్లో సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీ కార్యక్రమం

మేం స్కిల్ గణన, ప్రపంచవ్యాప్తంగా ఉపాధి అవకాశాలపై దృష్టి పెట్టాం. రాష్ట్ర యువతకు అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు సిద్ధంగా ఉన్నాం. తద్వారా వారు ఆర్థికంగా స్థిరపడే అవకాశాలను కల్పిస్తాం. రాష్ట్రంలో విశాలమైన సముద్ర తీరం ఉంది. సమర్థవంతమైన మౌలిక సదుపాయాలు, అవసరమైన మానవ వనరులు ఉన్నాయి. మా రాష్ట్రంలో ఆటోమొబైల్, హార్డ్‌వేర్ మానుఫ్యాక్చరింగ్, ఫార్మా, అగ్రో ప్రాసెసింగ్, తిరుపతి లోని ఎలక్ట్రానిక్స్ సిటీలో మంచి అవకాశాలు ఉన్నాయి. రాష్ట్రానికి దగ్గర్లో బెంగుళూరు ఎయిర్ పోర్ట్ ఉంది. గ్రీన్ ఎనర్జీ, హైడ్రోజన్ అమలు చేసే ఆలోచన ఉంది. రాబోయే 4,5 నెలల్లో సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీ అమలు చేసే తొలి కార్యక్రమం చేపట్టబోతు న్నాం. రాష్ట్ర సామర్థ్యాలు పరిశీలించి పారిశ్రామిక వేత్తలు మంచి ఆలోచనలతో వస్తే కలిసి పనిచే ద్దాం. మీరు ఆలోచనలతో వస్తే మేం అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాం.

### లండన్, సింగపూర్ మోడల్‌గా విశాఖ ఫిన్‌టెక్ హబ్

గతంలో మేం విశాఖపట్నాన్ని ఫిన్ టెక్ హబ్‌గా తీర్చిదిద్దాం. లండన్, సింగపూర్‌ను మోడల్‌గా తీసుకొని విశాఖను ఫిన్ టెక్ హబ్‌గా మరింత అద్భుతంగా తీర్చిదిద్దుతాం. మీకె లాంటి రాయితీలు ఇవ్వాలన్న అంశంపై ఆలోచిస్తాం. పరిశ్రమలకు మెరుగైన అవకాశాలు కల్పిస్తాం. తొమ్మిదేళ్ల కాలంలో హైదరాబాద్‌లో అత్యుత్తమ ఎకో సిస్టంను రూపొందించాం. ఏపీ గత ఐదేళ్లలో అభివృద్ధికి నోచుకోలేదు. రాష్ట్రంలో అభివృద్ధి చెందేందుకు అన్ని రకాల వనరులు, అవకాశాలు ఉన్నాయి. మినరల్ వెల్త్, వ్యవసాయ రంగ భూములు ఉన్నాయి. ప్రపంచంలో ఎక్కడైనా పనిచేయగలిగిన సత్తా తెలుగువారికి ఉంది. ప్రపంచంలో పని చేస్తున్న భారతీయుల్లో తెలుగువారు తప్పక ఉంటారు. కొత్త ఆలోచనలతో రాష్ట్రానికి వస్తే కలిసి పనిచేద్దాం. మళ్లీ మనమంతా ఈ సంవత్సరంలోనే డైనమిక్ సిటీ అయిన విశాఖ పట్నంలోనే కలుద్దాం.

### భవిష్యత్ నగరంగా అమరావతి...పెట్టుబడులతో రండి

ఏ దేశంతో అయినా పోల్చి చూడండి మా యువత సత్తా తెలుస్తుంది. అమరావతికి పెట్టుబడులతో రండి. మీ సంస్థల ప్రధాన కార్యాలయాలు ఇక్కడ నెలకొల్పండి. మీకు భూములిచ్చే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుంది. నాలెడ్జ్ ఎకానమీ, పబ్లిక్ పాలసీ క్రియేషన్ హబ్‌గా అమరావతి మారనుంది. అమరావతి భవిష్యత్ నగరంగా రూపుదిద్దుకోబోతుంది. త్వరలో అమరావతిని మేం అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దుతాం. అమరావతిలో డేటా అథారిటీ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేద్దాం. ప్రస్తుతం మా దగ్గరున్న డేటా సమగ్రంగా లేదు. ముందస్తుగా మనం ఏ ఒక్కరూ ప్రశ్నించలేని డేటాను సమకూర్చుకోవాలి. మీరు వినూత్న ప్రతిపాదనలతో రండి. అందుకు తగ్గ వసతులను మేం కల్పిస్తాం. నేను ఏ విషయాన్ని అయినా ముందుగానే అంచనా వేసి అమలు చేస్తాను. 1998లో అమలు చేసిన విద్యుత్ రంగ సంస్కరణల వల్ల నాకు ఎదురుదెబ్బ తగిలినప్పటికీ ఆ సంస్కరణల ఫలితం గానే హైదరాబాద్ విశ్వనగరంగా నేడు సగర్వంగా నిలబడింది. అది నాకు మంచి పేరుతో పాటు సంతృప్తినిచ్చింది.

### సీఐఐ యూనివర్సిటీని ప్రారంభించండి

అమరావతిలో నిర్మించాల్సిన సీఐఐ యూనివర్సిటీ గత విధానాల కారణంగా ముంబయికి తరలింది. యూనివర్సిటీ సెంటర్‌ను అమరావతిలో నిర్మించేందుకు తోడ్పాటు అందించాలన్న సీఐఐ ప్రతినిధుల ప్రతిపాదన మేరకు చంద్రబాబు స్పందించారు. మీరు సీఐఐ 2వ యూనివర్సిటీని అమరావతిలో ప్రారంభించండి. మేం అందుకు అవసరమైన భూమిని కేటాయిస్తాం. మంచి ఆలోచనతో రండి అమలు చేసేందుకు మేం సంసిద్ధంగా ఉన్నాం. అమరావతిని అద్భుతమైన నగరంగా నిర్మించేందుకు అందరి తోడ్పాటు అవసరం.

### మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే...!

నారాయణవరం మండలం జులై 6(ఉదయం ప్రతినిధి) నారాయణవనం మండలం గోవిందప్ప నాయుడు కండ్రిగ యుపి స్కూల్లో మధ్యాహ్న భోజనాన్ని సత్యవేడు శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం పరిశీలించి, నారాయణవనం మండలం గోవిందప్ప నాయుడు కండ్రిగ యుపి స్కూల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, రుచి చూశారు. శనివారం మధ్యాహ్నాం అదే పాఠశాలలో నోట్ బుక్స్ పంపిణీ అనంతరం మధ్యాహ్న భోజనంపై ఎమ్మెల్యే ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఉండదు

**- స్పష్టం చేసిన కేంద్రమంత్రి కుమారస్వామి**



విశాఖ: విశాఖ స్టీల్ ప్లాంట్ దేశ ఆర్థికాభివృద్ధికి సహాయపడుతోందని కేంద్ర పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి అన్నారు. విశాఖ పర్యటనకు వచ్చిన ఆయన.. గురువారం స్టీల్ ప్లాంటును పరిశీలించారు. అనంతరం ఆయన మాటాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్‌పై అనేక మంది ఆధారపడి ఉన్నారన్నారు. దీన్ని రక్షించడం తమ బాధ్యత అని తెలిపారు. ప్లాంట్ మూతపడు తుందనే ఆందోళన వద్దన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆశీస్సులతో వంద శాతం సామర్థ్యంతో ఉత్పత్తి జరుగుతుందని తెలిపారు. స్టీల్ ప్లాంట్‌కు సంబంధించి అన్ని విషయాలు ప్రధాని మోదీ దృష్టికి తీసు కెళ్తామన్నారు. ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ ఉండదని స్పష్టంగా చెబుతున్నామన్నారు. దీనిపై ప్రధాని నరేంద్ర మోదీ అనుమతి తీసుకున్నాక అధికారిక నిర్ణయం ఉంటుందని తెలిపారు. కార్మికులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. తనకు 2 నెలలు సమయమివ్వాలని కోరారు. మంత్రి వెంట కేంద్ర ఉక్కుశాఖ సహాయ మంత్రి శ్రీనివాసవర్మ, విశాఖ ఎంపీ శ్రీభరత్, విశాఖ నార్త్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, తదితరులు ఉన్నారు.

## కేంద్రమంత్రి కుమారస్వామికి లోకేష్ ధన్యవాదాలు

అమరావతి: విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఉండబోదని స్పష్టం చేసిన కేంద్రమంత్రి కుమారస్వామికి రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఎక్స్ వేదికగా ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మనోభా వాలను నిలబెట్టిన కేంద్రమంత్రి కుమార స్వామికి ధన్యవాదాలు అంటూ ఎక్స్‌లో లోకేష్ పోస్ట్ చేశారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ లేదంటూ చేసిన ప్రకటన రాష్ట్రం మొత్తానికి ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. కేంద్రమంత్రి ప్రకటన నీలి మీడియాను నిరాశ పరిచి ఉండొచ్చు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజల పట్ల అంకితభావంతో ఉంది. మాది ప్రజా ప్రభుత్వం, ప్రజల అంచనాలను అందుకోవడమే మా ప్రాధాన్యం. జగన్, నీలి మీడియాకు ప్రజలు ఇప్పటికే గుణపాఠం చెప్పారు. హెచ్చరికను పట్టించుకోకపోతే 2029లో మరోసారి ఘోర ఓటమి తప్పదు. తప్పుడు వార్తలు నమ్మే స్థితిలో రాష్ట్ర ప్రజలు లేరని నారా లోకేష్ అన్నారు.

## పిడుగురాళ్లలో మంత్రి నారాయణ పర్యటన

**- డయేరియా ప్రబలిన ప్రాంతాల పరిశీలన**

**- కట్టడిపై అధికారులతో సమీక్ష**

పిడుగురాళ్ల: పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో డయేరియా కేసులు పెరుగుతుండటంపై రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమయింది. పిడుగురాళ్ల లెనిన్ నగర్ , మారుతి నగర్‌లో మంత్రి నారాయణ గురువారం పర్యటించారు. డయేరియా ప్రభావిత ప్రాంతంలో అధికారులతో కలిసి పలు ప్రాంతాలను పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణ, తాగు నీటి బోర్లను పరిశీలించారు. స్వయంగా కొంతమంది ఇళ్లకు వెళ్లి నీటి సరఫరా, వాడకంపై మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. లెనిన్ నగర్ పీహెచ్‌సీలో చికిత్స పొందుతున్న డయేరియా బాధితులను మంత్రి నారాయణ పరామర్శించారు. బాధితులకు అందుతున్న వైద్యంపై ఆరా తీశారు. డయేరియా కట్టడికి తీసుకోవాల్సిన చర్యలపై స్థానిక ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో అధికారులతో మంత్రి నారాయణ సమీక్షించారు.

అభివృద్ధి చేసి..

# ప్రజల రుణం తీర్చుకుంటా

## ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటన

- విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకుంటాం
- ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తయితే ప్రతి ఎకరాకు సాగునీరు
- పోలవరం ఎడమ కాల్వ పనులకు త్వరలోనే టెండర్లు
- రూ.800 కోట్లతో మొదటి దశ పనులు..2.20 లక్షల ఎకరాలకు సాగునీరు
- కృష్ణా-గోదావరి-పెన్నా-వంశధార నదుల అనుసంధానంతో కరవు దూరం
- గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అన్ని విధాలా దివాళా
- అధికారులు కార్పెట్ కల్చర్ మానుకోవాలి
- అనకాపల్లి జిల్లా దార్లపూడి వద్ద పోలవరం ఎడమ కాల్వను పరిశీలించిన సీఎం

పాయకరావుపేట/దార్లపూడి(చైతన్యరథం): ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తయితే ఉత్తరాంధ్రలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించవచ్చని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సుజల స్రవంతిని పూర్తి చేస్తే ఉత్తరాంధ్ర ప్రాంతమంతా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనకాపల్లి జిల్లాలో 2.80 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు తాగునీటి సమస్య కూడా పరిష్కారం అవుతుందన్నారు. సుజల స్రవంతి పనుల్లో టీడీపీ హయాంలో చేసిన పనులు తప్ప గత ప్రభుత్వంలో కొంచెం కూడా పురోగతి లేదన్నారు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని, ఒక్క అంగుళం కూడా పని ముందుకు కదల్లేదన్నారు. ఐదేళ్లలో ఎక్కడైనా తట్ట మట్టి వేశారా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి ఉత్తరాంధ్రలో గురువారం చంద్రబాబు నాయుడు పర్యటించారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గం దార్లపూడి వద్ద పోలవరం ఎడమ కాల్వను పరిశీలించారు. అంతకుముందు కాల్వ పనులపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పర్యటనకు వచ్చిన సీఎంకు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు, జిల్లా ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి చంద్రబాబు ప్రసంగించారు.

### ప్రజల రుణం తీర్చుకునే బాధ్యత నాపై ఉంది

ఓట్లు వేసి గెలిపించిన ప్రజల రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత తమపై ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో ఉభయ గోదావరి జిల్లాల తర్వాత ఎక్కువ ఆదరించిన ప్రాంతం ఉత్తరాంధ్ర. కూటమి అభ్యర్థులను మంచి మెజారిటీతో గెలిపించారు. మీ రుణం తీర్చుకోవడానికే ఇక్కడికి వచ్చా. భగవంతుడు నాకు ఇచ్చిన శక్తినంతా ఉపయోగించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి మీ రుణం తీర్చుకుంటా. టీడీపీ-జనసేన-బీజేపీ కలిసి కూటమిగా వచ్చాయి. అరాచకాలు చేసిన వ్యక్తిని, తప్పులు చేసిన వ్యక్తిని ప్రజాకోర్టులో శిక్షించారు. రాజకీయాల్లో విర్రవీగితే సరిచేసే శక్తి ప్రజలకే ఉంది. ప్రజలు గెలవాలి..రాష్ట్రం నిలబడాలని ఎన్నికల ముందు ప్రచారం చేశాం. ఇప్పుడు ప్రజలు గెలిచారు..రాష్ట్రాన్ని నిలబెట్టడానికి మేము కష్టపడతాం. ఇప్పటికే పోలవరం, అమరావతి, విద్యుత్ రంగంపై శ్వేతపత్రం విడుదల చేశాం. పోలవరంను 72 శాతం నేను పూర్తి చేశాను. ఒక దుర్మార్గుడు వచ్చి డయాఫ్రం వాల్‌ను గోదావరిలో కలిపేశారు. కాఫర్ డ్యామ్‌లు డ్యామేజ్ అయ్యాయి. 2021 జూన్ కు నీళ్లు రావాల్సి ఉండగా నిర్వీర్యం చేశారు. పోలవరం రాష్ట్రానికి వరం. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తి చేసి పోలవరం ద్వారా గోదావరి నీళ్లు తీసుకొస్తే ప్రతి ఎకరాకు నీరు అందించొచ్చు.. కరువు అనే సమస్య ఉండదు. గత ప్రభుత్వ నిర్వాకంతో పోలవరం పూర్తవ్వడానికి ఆలస్యం అవుతోంది. అందువల్ల పురుషోత్త పట్నం, పుష్కర లిఫ్ట్‌ల ద్వారా 2,500 క్యూసెక్కుల నీటిని ఈ ప్రాంతానికి తీసుకురావొచ్చు. అండర్ పాస్ లకు కూడా టెండర్లు పిలిచి త్వరితగతిన పూర్తి చేస్తామని సీఎం తెలిపారు.



### విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకుంటాం

*విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ఏ విధంగా కాపాడుకోవాలో ఆలోచిస్తున్నాం.. కానీ ఒక పనికి మాలిన పార్టీ ఉంది. ఆ పార్టీ నేతల పొట్ట నిండా అబద్ధాలే.. వారికి కల వచ్చిందంటా...అమ్మడానికి నేను ఒప్పుకున్నానంట..దీనిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. తెలుగువారి ఆత్మ గౌరవానికి ప్రతీక విశాఖ ఉక్కు. 'విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు' అని పోరాడి ఫ్యాక్టరీని సాధించుకున్నాం. అబద్ధాలు చెప్పే వారి మాటలు ఖండిస్తూ వాస్తవాలు చెప్పాలి. కరుడుగట్టిన ఆర్థిక ఉగ్రవాదులు విశాఖను దోచేశారు..వీళ్లను వదలిపెట్టను. ప్రజల మనోభావాలకు అనుగుణంగా పని చేస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ మీద విషం కక్కుతున్నారని చంద్రబాబు మండిపడ్డారు. గతంలో వాజపేయి ప్రభుత్వంలో నేను స్టీల్ ప్లాంట్ కాపాడాను. మళ్ళీ నేను స్టీల్ ప్లాంట్ కాపాడతానని స్పష్టం చేశారు. ఫ్యాక్టరీ తీవ్ర నష్టాల్లో ఉన్నప్పటికీ నాడు కేంద్ర ఆర్థిక సాయంతో సంస్థను కాపాడుకున్నామన్నారు. ఇప్పుడు కూడా స్టీల్ ప్లాంట్ ను ఎలా కాపాడుకోవాలో తనకు తెలుసునని, ఆ బాధ్యత తనదేనని స్పష్టం చేశారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై వైసీపీ చిల్లర ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దని చంద్రబాబు పిలుపునిచ్చారు.*

### నదుల అనుసంధానంతో కరవు నివారణ

ఉత్తరాంధ్ర సుజల స్రవంతిలో ఎడమ కాలువ 214 కి.మీ పూర్తి కావాల్సి ఉంది. మొదటి విడతగా కాలువను 93 కి.మీ పూర్తి చేయడానికి రూ.800 కోట్లు ఖర్చు అవుతుంది. దీంతో అనకాపల్లి పరిధిలో లక్ష ఎకరాలకు నీరందించవచ్చు. ఇప్పుడే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తాం. యాక్షన్ ప్లాన్ తయారు చేశాక మరింత వేగవంతంగా పనులు పూర్తి చేస్తాం. ఉమ్మడి తూర్పుగోదావరి, విశాఖ జిల్లాల్లో 4 లక్షల ఎకరాలకు పోలవరం ఎడమ కాల్వ ద్వారా సాగునీరు అందించవచ్చు. 23 టీఎంసీల నీళ్లతో అనకాపల్లి జిల్లాలో ఇంటింటికీ కుళాయిల ద్వారా నీరందించవచ్చు. రూ.800 కోట్లు ఖర్చు చేసి 93వ కి.మీ వరకు 2.20 లక్షల ఎకరాలకు నీరందించేందుకు మొదటి విడతలో పనులు పూర్తి చేస్తాం. ఈ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి వంశధార నది దాకా వెళ్తుంది. వంశధార-గోదావరి-కృష్ణా-పెన్నా నదులు అనుసంధానం చేసి రాష్ట్రంలో కరువు లేకుండా చేస్తామని సీఎం స్పష్టం చేశారు

గత ప్రభుత్వ అసమర్థత కారణంగా 3 షుగర్ ఫ్యాక్టరీలు మూత

ఈ ప్రాంతంలోని షుగర్ ఫ్యాకర్టీ రైతులకు కూడా హామీ ఇస్తున్నా.. గత అసమర్థ ప్రభుత్వం కారణంగా 3 షుగర్ ఫ్యాక్టరీలు పడకేశాయి. ఇక్కడి రైతులకు కూడా న్యాయం జరగాలి.. వారి భాగస్వామ్యంతోనే ఫ్యాక్టరీలు నడవాలి. రైతులకు న్యాయం చేస్తాం. శాశ్వతంగా సమస్యను పరిష్కరిస్తాం. నేను కష్టపడతాను.. సంపద సృష్టించి ఆదాయం పెంచి పేదలకు పంచుతాం. మీకు వెసులుబాటు ఇవ్వాల్సిన బాధ్యత ఎన్డీయే ప్రభుత్వంపై ఉంది. దేశంలో ఎక్కడా ఇవ్వని విజయాన్ని ఏపీ ప్రజలు ఎన్డీయేకు ఇచ్చారు. ఇది చారిత్రక విజయం. 95 వేల మెజారిటీతో అభ్యర్థులను గెలిపించారు. మీ రుణం తీర్చుకోవడం మా బాధ్యత. దొంగ మాటలు చెప్పేవాళ్ల మాటలు నమ్మి బజారులో తిరగనిస్తే బతుకులు ఏమవుతాయో ఆలోచించాలని సీఎం చంద్రబాబు హితవు పలికారు.

### ఆడంబరాలు మానుకోవాలి

ప్రజల ఆదాయం పెంచే మార్గం చూస్తాం. నైపుణ్య గణన చేసి యువతలో నైపుణ్యం పెంచేందుకు శ్రీకారం చుట్టబోతున్నాం. ఉచితంగా ఇసుక ఇస్తామని చెప్పి అందిస్తున్నాం. నేను, పవన్ కళ్యాణ్, మోదీ చెప్పిన మాటలను ప్రజలు విశ్వసించారు. నెంబర్ వన్ రాష్ట్రంగా తయారు చేస్తాం. సచివాలయ సిబ్బందితో ఒకే రోజు పింఛన్లు అందించాం...కానీ నాటి ప్రభుత్వం సచివాలయ సిబ్బందితో పింఛన్ల పంపిణీ సాధ్యం కాదని చెప్పింది. పెంచిన పింఛన్లు ఇస్తూనే ఉద్యోగులకు సైతం సకాలంలో జీతాలు అందించాం. మాపై అభిమానం అనే పూల వర్షం కురిపించి స్వాగతం పలికారు. ప్రజలు కూడా నేతలకు సహకరించాలి. మీ శ్రేయస్సే మా అభిమతం. నవ్విన కొట్టే వ్యక్తి మొన్నటిదాకా పాలించారు. మీరంతా సంతోషంగా ఉండాలి.. మీ సంతోషం కోసం మేము పని చేస్తాం. గత ముఖ్యమంత్రి ఎక్కడికైనా వస్తే చెట్లు నరికి, పరదాలు కట్టి, షాపులు మూయించేవారు. ఇక్కడ అధికారులు కార్పెట్లు వేశారు.. ఇక్కడికి రాజులు రాలేదు ప్రజలకు సేవ చేయడానికి వచ్చాం. ఈ కార్పెట్ కల్చర్ అధికారులు వదలాలి. అందరం మట్టిలోనే పుట్టాం.. చనిపోయినా మట్టిలోకే పోతాం. ఆడంబరాలు అవసరం లేదు.. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తే చాలు. ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు చేస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

### జగన్ అనే భూతాన్ని భూస్థాపితం చేయాల్సింది ప్రజలే

సూపర్-6 హామీలు కూడా త్వరలో అమలు చేస్తాం.. ప్రతి కుటుంబానికి అండగా ఉంటాం. బాధ్యతలు చేపట్టి 30 రోజులు కూడా కాలేదు.. అయినా చెప్పినమాట ప్రకారం పింఛన్ ను రూ.3 వేల నుండి రూ.4 వేలకు పెంచాం. మూడు నెలల బకాయిలు కలిపి రూ.7 వేలు ఒకేసారి అందించాం. దేశంలోనే ఇదొక చారిత్రాత్మక ఘట్టం. మొదటి సంతకం డీఎస్సీపైనే పెట్టి 16,347 పోస్టుల భర్తీకి ఆమోదం తెలిపాం. మీ భూములు కొట్టేసేందుకు తెచ్చిన ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్‌ను కూడా రద్దు చేశాం. 183 అన్న క్యాంటీన్లను ఆగస్టు 15 నుండి ప్రారంభించబోతున్నాం. పేదవాడికి అన్నం పెడితే సహించలేని మనస్తత్వం గత ప్రభుత్వానిది. పెట్టుబడిదారులతో మాట్లాడుతుంటే, మీ రాష్ట్రంలో భూతం ఉంది...అది లేస్తే ఏమవుతుందోనని అంటున్నారు. ఆ భూతానికి భూత వైద్యం చేసి శాశ్వతంగా భూస్థాపితం చేసే బాధ్యత ప్రజలకే అప్పజెప్పామని వారితో చెప్పా. ఆ భూతాన్ని కంట్రోల్ చేసే వైద్యులు ప్రజలనని చంద్రబాబు అన్నారు.



# నెలరోజుల పాలనలో బాబు మార్క్!

- భేష్ అంటూ పోగ్రెస్ రిపోర్టు ఇస్తోన్న ప్రజలు
- సంక్షేమం, అభివృద్ధి జోడెద్దులుగా పరుగు
- చారిత్రక సంతకాలతో పెరిగిన ప్రభుత్వ ప్రతిష్ట
- అమల్లోకి వస్తోన్న ఎన్నికల హామీలు
- పింఛన్లు, ఉచిత ఇసుకతో ప్రజల్లో సంబరాలు
- నేరాల ఛేదనలో పెరిగిన పోలీస్ వేగం
- రాష్ట్రానికి పరుగున వస్తోన్న పెట్టుబడిదారులు
- వైకాపాకు చెమటలు పట్టిస్తున్న శ్వేతపత్రాలు
- మైల్‌స్టోన్‌గా నిలుస్తోన్న లోకేష్ ప్రజాదర్బార్

> ప్రజలు మనకు అధికారం ఇచ్చింది పెత్తనం చెలాయించడానికి కాదు, సేవ చేయడానికి...
>
> నా కల.. సంకల్పం.. లక్ష్యం.. అన్నీ ఒక్కటే. ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలపడం.

అమరావతి (చైతన్య రథం): ఎన్నికల్లో చరిత్రాత్మక విజయాన్ని సాధించిన చంద్రబాబు.. జూన్ 12న ప్రధాని నరేంద్రమోదీ సమక్షంలో లక్షలాది ప్రజల మధ్య ప్రమాణ స్వీకారం చేసి నేటికి నెల రోజులైంది. జూన్ 14న సచివాలయంలోని మొదటి బ్లాక్ సీఎం ఛాంబర్ నుంచి పాలన మొదలుపెట్టిన బాబు -తొలిరోజే ఐదు దస్త్రాలపై చారిత్రక సంతకాలు చేసి భేష్ అనిపించుకున్నారు. మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, పెంచిన పింఛన్లు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, నైపుణ్య గణన దస్త్రాలపై చారిత్రక సంతకాలే చేశారు. ఒక్కొక్కటిగా ఎన్నికల హామీల అమలుచేస్తోన్న చంద్రబాబు -ముందుగా ప్రజా సంక్షేమానికే పెద్దపీట వేశారు. పెంచిన పెన్షన్ రూ.4వేల పంపిణీ జులై 1నుంచి అమలుచేసి రాష్ట్ర ప్రజల ప్రశంసలు అందుకున్నారు. ఏప్రిల్, మే, జూన్ మాసాల్లోని వెయ్యి రూపాయల బకాయిలు కలిపి -లబ్దిదారులకు రూ.7వేలు పింఛను ఒక్కరోజులోనే ఇవ్వడం చంద్రబాబు ప్రభుత్వ సమర్థతకు నిదర్శనం. అలాగే.. ఉచిత ఇసుక విధానాన్ని అమల్లోకి తెచ్చి నిర్మాణ రంగానికి కొత్త జవసత్వాలు అందించింది ప్రజా ప్రభుత్వం. తవ్వకాలు, సీనరేజ్, రవాణా ఖర్చులువంటి నామమాత్ర రుసుము చెల్లించి ఇసుకను ఉచితంగా తీసుకునే విధానాన్ని తీసుకురావడం అభినందనీయం. ఇక ఐదేళ్ల తరువాత -ప్రభుత్వోద్యోగులు నెల మొదటి తారీఖునే జీతాలు తీసుకున్నారు. చంద్రబాబు మార్క్ పాలనకు ఇది నిదర్శనం. ఉద్యోగుల గౌరవం ఇనుమడించే రోజులు మళ్లీ వచ్చాయంటూ ఆనందం వ్యక్తమవుతోంది. వైసీపీ పాలనలో రెచ్చిపోయిన గంజాయి మాఫియాకు చంద్రబాబు సర్కారు పూర్తిగా చెక్ పెట్టింది. అలాగే ఉత్తరాంధ్ర కేంద్రంగా పెద్దఎత్తున సాగవుతోన్న గంజాయి ఎల్లలు దాటి విదేశాలకు తరలుతున్న పరిస్థితి. దీనిపై ఉక్కుపాదం మోపేందుకు 100 రోజుల ప్రణాళిక సిద్ధం చేసి, సబ్‌కమిటీని ఏర్పాటు చేశారు. ఐదేళ్లుగా వైసీపీ ప్రభుత్వం ఎండబెడుతున్న పట్టిసీమ -చంద్రబాబు పాలనలో మళ్లీ జీవం పోసుకుంది. పట్టిసీమ ద్వారా రెండు నదులను అనుసంధానించిన చంద్రబాబు, ఈ ఖరీఫ్‌కు నీళ్లు వదలి రైతుల కలలు సాకారం చేశారు.

**ప్రజాదర్బార్ సూపర్ హిట్**

మంగళగిరినుంచి అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన యువనేత నారా లోకేష్ వినూత్న పాలనా విధానానికి శ్రీకారం చుట్టిందే -ప్రజాదర్బార్. ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడమే కాదు, తక్షణ పరిష్కారాలు చూపిస్తూ పాలనను యువనేత కొత్తపుంతలు తొక్కించడం -ఓ మైల్‌స్టోన్‌గా నిలుస్తోంది. రాష్ట్రంలోని ఎక్కడెక్కడి నుంచో తమ సమస్యలు చెప్పుకోడానికి వస్తోన్న ప్రజలు వేలాదిగా బారులు తీరుతుంటే.. ఎవ్వరినీ నిరుత్సాహపర్చకుండా ఓపిగ్గా సమస్యలు విని తనదైన పరిష్కారాలు చూపిస్తోన్న లోకేష్ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచారు. గత ప్రభుత్వంలో పెద్దఎత్తున సాగిన అవినీతికి కారకులు, ప్రభుత్వ పెద్దల అడుగులకు మడుగులొత్తిన అధికారులపై చంద్రబాబు ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ఇందులో భాగంగా టీటీడీలో జరిగిన అవినీతి, ఈవో ధర్మారెడ్డి తీసుకున్న నిర్ణయాలపై విజిలెన్స్ విచారణ సాగుతోంది. అలాగే సమాచార శాఖ కమిషనర్‌పైనా విజిలెన్స్ విచారణకు ఆదేశిస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతో ఆయా శాఖల్లో అవినీతి తిమింగలాలు బెంబేలెత్తుతున్నాయి.

**లోకేష్.. ది గ్రేట్**

ఏ సమస్యపైనైనా రాష్ట్ర మంత్రులు ఎలా స్పందించాలో ఒక బెంచ్‌మార్క్ క్రియేట్ చేశారు యంగ్ లీడర్ నారా లోకేష్. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేస్తున్న ఇంటర్ సర్టిఫికేట్‌లోవున్న చిన్న సాంకేతిక సమస్య కారణంగా నా భవిష్యత్ ప్రశ్నార్థకమైందంటూ ఓ దివ్యాంగ విద్యార్థి ఇచ్చిన వాట్సాప్ సమాచారానికి క్షణాల్లో స్పందించారు విద్యా మంత్రి లోకేష్. సమస్యను క్షుణ్ణంగా తెలుసుకుని.. పరిష్కారం దిశగా ఆగమేఘాల మీద జీవోనే విడుదల చేశారు. సమస్య తన దృష్టికి తెచ్చిన విద్యార్థికి పూర్తి న్యాయం జరిగే వరకూ అధికారులతో ఫాలోషప్ చేయించారు. ఫలితంగా ఆ విద్యార్థికే కాదు, మరో 23మంది దివ్యాంగ విద్యార్థుల భవిష్యత్తే మారిపోయింది. దివ్యాంగుల కోటాలో 24మంది రాష్ట్ర విద్యార్థులకు ఐఐటీ, ఎన్ఐటీ, ట్రిపుల్ ఐటీల్లో సీట్లు దక్కాయి. సమస్యను పరిష్కరించడం ఒక ఎత్తయితే.. వాళ్లందరినీ పిలిపించుకుని అభినందించి.. బాగా చదువుకోమని ల్యాప్‌టాప్ గిఫ్టులు ఇచ్చి పంపించడం లోకేష్‌కే చెల్లు. మంత్రిగా మొదటి నెలలోనే ప్రభుత్వానికి వందమార్కులు సాధించారు లోకేష్.

**నేరాల ఛేదనలో తరవేగం**

జగన్ ప్రభుత్వంలో గాడితప్పిన పోలీసు వ్యవస్థలో సమూల మార్పులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. నేరాల నియంత్రణ, కేసుల ఛేదనకు సత్వరమే స్పందిస్తోంది. ఇందుకు నిదర్శనమే బాపట్ల జిల్లా ఈపూరుపాలెం కేసు. బాలికను అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను 48 గంటల్లోనే పట్టుకున్నారు. అలాగే అనకాపల్లిలో బాలిక హత్య కేసులోనూ పోలీసు బృందాలను అప్రమత్తం చేయడంతో నిందితుడు తప్పించుకోలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇక -రాష్ట్రంలో ప్రభుత్వం ఒకటుంటుందని ప్రజలు మర్చిపోయి ఐదేళ్లయ్యింది. అడ్డొచ్చిన వాళ్లకు ఉక్కుపాదంతో తొక్కేసిన ఐదేళ్ల పాలన చూసిన ప్రజలు.. ఇప్పుడు చంద్రబాబు పాలనలో స్వేచ్ఛగా ఊపిరి తీసుకుంటున్నారు. ఇప్పుడు ప్రభుత్వం పని చేస్తుంది. యంత్రాగం పని చేస్తుంది. ప్రజలు స్వేచ్ఛగా బతుకుతున్నారు. నెలరోజుల్లో మారిపోయిన రాష్ట్ర దృశ్యాన్ని చూసి.. ప్రజలే ఆశ్చర్యపోతున్నారు. చంద్రబాబు నిరాడంబరత ప్రజలను విస్మయానికి గురి చేస్తోంది. తన కాన్వాయ్ కోసం ట్రాఫిక్ ఆపొద్దని, ప్రజలను ఇబ్బంది పెట్టొద్దనీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించక మునుపే అధికారులను ఆదేశించడం గొప్ప పరిణామం. 'ప్రజలతో ఇష్టానుసారం వ్యవహరించకండి, భద్రత విషయంలో అవసరమైన ఏర్పాట్లు చేస్తే చాలు' అని చంద్రబాబు ఆదేశాలిచ్చారు. పోలీసులు ప్రజా సేవకులుగా మారాలని సూచించారు.

**పెట్టుబడులకు గమ్యస్థానం**

ప్రభుత్వం ఏర్పాటైన దగ్గర్నుంచీ పెట్టుబడుల ఆకర్షణపై దృష్టిపెట్టిన చంద్రబాబు.. అందుకు అనుగుణంగా అడుగులేస్తున్నారు. ఆరంభంలోనే అదిరిపోయే ప్రాజెక్టుకు బాటవేసిన బాబు, మున్ముందు ఇంకెలాంటి ప్రాజెక్టులు తెస్తారోనన్న ఆసక్తి రాష్ట్రంలో కనిపిస్తోంది. ఇప్పటికే 75వేల కోట్ల పెట్టుబడులతో బీపీసీఎల్ రిఫైనరీకి మార్గం సుగమం చేశారు. ఇక -ఎలక్ట్రిక్ వాహన తయారీ కంపెనీ విన్ ఫాస్ట్‌ను రాష్ట్రానికి తీసుకొస్తున్నారు. రూ.4వేల కోట్ల పెట్టుబడితో ప్రాజెక్టు నెలకొల్పేందుకు విన్ ఫాస్ట్ అంగీకారం తెలిపింది. ఎన్నికల ప్రచారంలోనే అన్న క్యాంటీన్లకు హామీ ఇచ్చిన చంద్రబాబు.. ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించిన వెంటనే పునరుద్ధరణ దూస్త్రంపై సంతకం చేశారు. ఆగస్టు 15నుంచి 183 అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేయనున్నారు. నిత్యావసరాల్లో జరుగుతోన్న దోపిడీపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపడం గొప్ప విజయం. వ్యాపార అక్రమాలకు పాల్పడితే ప్రభుత్వం సహించదన్న బలమైన సందేశాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రజల్లోకి పంపించగలిగారు. అలాగే, నైతిక విలువలకు పాతరేసి.. వైఎస్ జగన్ దుష్టపాలనకు కొమ్ముగాసిన ఐఏఎస్‌లను సమూలంగా ప్రక్షాళన చేశారు. వివిధ శాఖలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న ముఖ్యమంత్రి -నిస్తేజమైన శాఖలను పునరుజ్జీవింప చేస్తున్నారు.

**చెమటలు పట్టిస్తున్న 'శ్వేతపత్రాలు'**

గత అసమర్థ ప్రభుత్వ పాలనలో రాష్ట్రానికి దాపురించిన దారుణ నష్టాలపై ప్రజలకు అవగాహన కలిగించేందుకు చంద్రబాబు విడుదల చేస్తున్న 'శ్వేతపత్రాల' గత ప్రభుత్వ పెద్దలకు చెమటలు పుట్టిస్తున్నాయి. వైసీపీ నిర్లక్ష్యం కారణంగా జీవనాడి పోలవరానికి ఎంతమేర నష్టం వాటిల్లిందో లెక్కలు సహా వివరిస్తూ శ్వేతపత్రం విడుదల చేశారు. అలాగే, ప్రజా రాజధాని అమరావతిపైనా, కీలకమైన విద్యుత్ శాఖపైనా శ్వేతపత్రాలు విడుదల చేశారు. ఆర్థిక శాఖ, మద్యం విధానాలపైనా త్వరలో శ్వేతపత్రాలు విడుదల కానున్నాయి. అలాగే -ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న తరువాత తొలి సోమవారమే పోలవరం క్షేత్రస్థాయి సందర్శనకు పరుగులు తీశారు చంద్రబాబు. దెబ్బతిన్న డయాఫ్రం వాల్, అప్పర్, లోయర్ కాఫర్‌డ్యామ్‌లపై విదేశీ నిపుణుల రిపోర్టులు తీసుకున్నారు. తదుపరి ప్రణాళికపై సీఎం చంద్రబాబు దృష్టిపెట్టారు. అలాగే, క్షేత్రస్థాయి పరిశీలనతో అమరావతి స్థితిగతులను అంచనా వేసిన సీఎం చంద్రబాబు.. తరవేగంగా భవిష్యత్‌పై దృష్టిపెట్టారు. అమరావతి దేదీప్యమానం చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న పక్షం రోజుల్లోనే వ్యవస్థలను గాడిలో పెట్టిన చంద్రబాబు... అధికారిక హోదాలో ఢిల్లీ పెద్దలను కలిసి రాష్ట్ర పునర్నిర్మాణానికి ఇతోధిక సహకారం అందించాలని కోరారు. అనుక్షణం రాష్ట్ర పురోభివృద్ధి కాంక్షతోనే చంద్రబాబు అడుగులేస్తున్నారనడానికి ఇదొక నిదర్శనం. ప్రజలకు కనిపించకుండా పరదాల వెనుకనుంచి పాలన సాగించిన జగన్‌ను చూసిన కళ్లతోనే.. నిత్యం ప్రజలమధ్యే ఉంటూ రాష్ట్రాభివృద్ధికి అలుపెరుగని పరుగులు తీస్తున్న చంద్రబాబును చూసి రాష్ట్రమే మురిసిపోతోంది. క్షణం సమయం దొరకడమే తరువాయి రాష్ట్ర పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు ప్రజల్లోకి వెళ్తున్నారు ముఖ్యమంత్రి. పోలవరం లెఫ్ట్ కెనాల్, భోగాపురం ఎయిర్‌పోర్టు పరిస్థితిని గురువారం పరిశీలించారు చంద్రబాబు.

**పార్టీ క్యాడర్‌కూ పూర్తి భరోసా**

ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రతి శనివారం ప్రజలను కలుస్తోన్న చంద్రబాబు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత రాష్ట్రానికి రావాల్సిన ప్రయోజనాలపై చర్చల కోసం తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. గత ప్రభుత్వం విభజన సమస్యలపై ఏనాడూ పట్టించుకున్న పాపానపోలేదు. నిబంధనలను బేఖాతరు చేస్తూ జగన్ ప్రభుత్వం గుండుకొట్టిన రుషికొండ గుట్టు రట్టుచేసింది బాబు ప్రభుత్వం. గత ప్రభుత్వం ప్రజాధనం ఏవిధంగా వృథా చేసిందో ప్రజలకు చూపించింది. పోలింగ్ కేంద్రంలోకి జొరబడి ఈవీఎంను ధ్వంసం చేసి సీఐపై హత్యాయత్నం చేసిన మాచర్ల వైసీపీ నేత పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్ట్ కూటమి ప్రభుత్వానికి పెద్ద విజయం. ప్రభుత్వాన్ని వేగంగా పరిగెత్తిస్తూనే.. పార్టీ క్యాడర్‌కు సమయాన్ని కేటాయించి బలమైన అడుగులేస్తున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు. ప్రజా ప్రభుత్వం నెలరోజుల పాలన భేష్ అంటూ కితాబిస్తోంది ఏపీ రాష్ట్రం.





# సామాన్యులకు అండగా లోకేష్ 'ప్రజాదర్బార్'





- 16వ రోజూ పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలు
- ప్రతి ఒక్కరి కష్టాన్ని వింటూ యువనేత భరోసా

అమరావతి(చైతన్యరథం): సామాన్య ప్రజానీకం పడుతున్న కష్టాలు, వారి సమస్యల పరిష్కారం కోసం విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్‌కు విశేష స్పందన లభిస్తోంది. ఉండవల్లి నివాసంలో గురువారం 16వ రోజు ప్రజాదర్బార్‌కు మంగళగిరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చారు. యువనేతకు నేరుగా కలిసి తమ సమస్యలు విన్నవించారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని స్వీకరించిన మంత్రి.. ఆయా సమస్యలను సంబంధిత మంత్రిత్వ శాఖలకు పంపి చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశాలు జారీచేశారు. యువనేత భరోసాతో సామాన్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వైసీపీ రేషన్ మాఫియాపై చర్యలు తీసుకోవాలి

పక్షవాతంతో బాధపడుతున్న తనకు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని మంగళగిరికి చెందిన సీహెచ్ శంకర్రావు..నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న తమకు ఎలాంటి ఆధారం లేదని, ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని చినకాకానికి చెందిన బి.పుల్లమ్మ కోరారు. దివ్యాంగురాలైన తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని చినకాకానికి చెందిన గౌసియా బేగం విజ్ఞప్తి చేశారు. సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బందిని క్రమబద్ధీకరించాలని మంగళగిరికి చెందిన ఉద్యోగులు కోరారు. రాజధాని అమరావతిలో అసైన్డ్ భూముల విక్రయంలో తలెత్తిన సమస్యలను పరిష్కరించాలని యర్రబాలెం, నవులూరు, నిడమర్రు, బేతపూడి, కురగల్లుకు చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతులు విజ్ఞప్తి చేశారు. మంగళగిరి నియోజకవర్గంలో రేషన్ అక్రమాలకు పాల్పడుతున్న వైసీపీ నేతలపై చర్యలు తీసుకోవాలని పి.నాగ సురేష్ ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్ వాడీలకు సరఫరా చేసిన గుడ్లకు గతేడాది డిసెంబర్ నుంచి చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని పంపిణీదారులు కోరారు. ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు రేషన్ కార్డుతో పాటు పెన్షన్, ఆరోగ్య శ్రీ సదుపాయాలు కల్పించాలని ఏపీఎస్ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జిల్లా గ్రామీణాభివృద్ధి(డీఆర్‌డీఏ), సెర్ప్ సంస్థలలో పనిచేస్తున్న మండల వ్యవసాయ నిపుణులను కొనసాగించాలని సిబ్బంది కోరారు. విద్యారంగం బలోపేతం కోసం ప్రాథమిక పాఠశాలలను కాపాడాలని, ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు మంత్రి లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. గుంటూరు సంపత్‌నగర్ లో తన వంద గజాల స్థలాన్ని కబ్జా చేశారని, తగిన న్యాయం చేయాలని కాట శ్రీనివాసరావు కోరారు. అనారోగ్యంతో బాధపడుతున్న తన కుమారుడికి వికలాంగ ధృవపత్రం మంజూరు చేసి ఆదుకోవాలని విజయవాడ జక్కంపూడి కాలనీకి చెందిన కే.సన్యాసి విజ్ఞప్తి చేశారు. క్యాన్సర్‌తో మంచానికే పరిమితమైన తనకు పెన్షన్ మంజూరు చేయాలని ఏలూరు జిల్లా చిత్తపూరుకు చెందిన మామిళ్లపల్లి పరమేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఆయా విజ్ఞప్తులను పరిశీలించిన మంత్రి నారా లోకేష్.. సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో కూటమి అఖండ విజయం సాధించడంపై యర్రబాలెంకు చెందిన మహిళా రైతులు గ్రామదేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఉండవల్లిలోని నివాసంలో మంత్రి లోకేష్‌ను కలిసి అభినందలు తెలిపారు. విజయవాడ 4వ డివిజన్‌లో ఫించన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్



















# పోలవరం ఎడమ కాలవ పనులు పరిశీలించిన సీఎం

ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి ఉత్తరాంధ్రలో చంద్రబాబు నాయుడు పర్యటించారు. అనకాపల్లి జిల్లా, పాయకరావుపేట నియోజకవర్గం, దార్లపూడి వద్ద పోలవరం ఎడమ కాల్వను పరిశీలించారు. అంతకముందు కాల్వ పనులపై ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ ను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రికి స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, హోం మంత్రి వంగలపూడి అనిత, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు, జిల్లా ఉన్నతాధికారులు స్వాగతం పలికారు.





















విజయనగరం జిల్లాలోని భోగాపురం విమానాశ్రయ పనులను గురువారం పరిశీలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు.

చైతన్యరథం

# మంగళగిరిలో వైభవంగా ఇస్కాన్ జగన్నాథ రథయాత్ర!

## - రథాన్ని లాగి యాత్రను ప్రారంభించిన మంత్రి నారా లోకేష్

మంగళగిరి (చైతన్యరథం): ప్రముఖ పుణ్యక్షేత్రమైన మంగళగిరిలో ఇస్కాన్ అధ్వర్యాన శ్రీజగన్నాథుని రథయాత్ర గురువారం వైభవంగా సాగింది. మంగళగిరి బస్టాండు వద్ద నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమానికి రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శ్రీజగన్నాథుడు, బలరాముడు, సుభద్రల విగ్రహాలకు తొలుత హారతి ఇచ్చిన లోకేష్... అనంతరం రథాన్నిలాగి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పరిసర ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు జై జగన్నాథ్, హరేకృష్ణ , హరేరామ్ అంటూ నినాదాలతో హెూరెత్తించారు. భక్తులు దారి పొడవునా శ్రీజగన్నాథుని రథం ముందు పాటలు పాడుతూ, సాంప్రదాయ నృత్యాలు చేస్తూ ఆనంద పారవశ్యంలో మునిగిపోయారు. ఇస్కాన్ సంస్థ ప్రతినిధులు ఒడిశాలోని పిప్లి నుంచి తెప్పించిన రంగుల పందిరి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. కృష్ణచైతన్యతత్వాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన బృందావనం శ్రీ ప్రభుపాద అడుగుజాడలను అనుసరించి ఇస్కాన్ సంస్థ దేశవ్యాప్తంగా ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో రథయాత్రలను నిర్వహిస్తూ భగవంతుడికి సేవచేసే అవకాశాన్ని కల్పిస్తోంది. ఇందులో భాగంగా గురువారం మంగళగిరిలో నిర్వహించిన రథయాత్రలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ ప్రజా సేవ అంటే పరమాత్ముడి సేవ అని అన్నారు. ఇప్పుడు అందరి దృష్టి మంగళగిరి వైపే ఉంది ఆ దేవుడి ఆశీస్సులతో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానని అన్నారు. ప్రజల కష్టాలు తొలగి అందరూ సుఖశాంతులతో ఉండేలా ఆ జగన్నాథుని ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నారు.













# మంత్రి నారా లోకేష్ వాట్సాప్ బ్లాక్

- వేల సంఖ్యలో మెసేజీలతో సాంకేతిక సమస్య
- పర్సనల్ మెయిల్ ఐడీకి పంపాలని విజ్ఞప్తి
- తానే స్వయంగా చూస్తానని వెల్లడి



మంగళగిరి: వేల సంఖ్యలో తమ సమస్యలను ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ వాట్సాప్‌నకు పంపుతుండటంతో సాంకేతిక సమస్యతో వాట్సాప్ బ్లాక్ అయింది. దీంతో ఇక నుంచి సమస్యలను తన పర్సనల్ మెయిల్ ఐడీ hello.lokesh@ap.gov.inకు పంపాలని లోకేష్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. సాయం కోసం వచ్చే ప్రజలకు తన ఇంటి తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని ఎన్నికలకు ముందే నారా లోకేష్ ప్రకటించారు. ఎన్నికల్లో అఖండ మెజారిటీతో గెలిచి మంత్రిగా బాధ్యతలు స్వీకరించాక ప్రతిరోజూ ప్రజలను కలిసి వారి సమస్యలు తెలుసుకునేందుకు ఉండవల్లి నివాసంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడమే ధ్యేయంగా అవిశ్రాంతంగా పనిచేస్తున్నారు. ఇదే సమయంలో తన వాట్సాప్‌నకు వచ్చిన మెసేజ్‌కు స్పందించి 25 మంది దివ్యాంగ విద్యార్థుల సమస్యను వేగంగా పరిష్కరించారు.

సమస్యను ఆయన దృష్టికి తీసుకెళితే చాలు పరిష్కారం అవుతుందని రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు విశ్వసిస్తున్నారు. ఈ నేపథ్యంలో వేలకొద్దీ మెసేజ్‌లతో తరచూ వాట్సాప్‌లో సమస్య ఉత్పన్నం అవుతుండడంతో ఇకనుంచి తన పర్సనల్ మెయిల్ ఐడీకి వినతులు, సమస్యలు పంపించాల్సిందిగా కోరారు. పాదయాత్రలో యువతను తనను దగ్గరగా చేర్చిన "హలో లోకేష్" కార్యక్రమం పేరుతోనే లోకేష్ ఈ మెయిల్ ఐడీ క్రియేట్ చేసుకున్నారు. పేరు, ఊరు, మొబైల్ నెంబర్, మెయిల్ ఐడీ, సమస్య -సహాయానికి సంబంధించిన పూర్తి వివరాలు వినతులలో పొందుపరచాలని సూచించారు. మెయిల్ చేస్తే తానే స్వయంగా స్పందిస్తానని ప్రకటించారు.

## రాష్ట్రంలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

అమరావతి: రాష్ట్రంలో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. 19 మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

**ఐఏఎస్ అధికారుల కొత్త పోస్టింగ్‌లు**

జి. అనంతరాము- అటవీ, పర్యావరణ శాస్త్ర సాంకేతిక ప్రత్యేక ప్రధాన కార్యదర్శి
ఆర్.పి. సిసోడియా- స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ కార్యదర్శిగా పోస్టింగ్
జి. జయలక్ష్మి- ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ గా బాధ్యతలు
కాంతిలాల్ దండే- ఆర్ అండ్ బీ ముఖ్యకార్యదర్శిగా బదిలీ
సురేశ్ కుమార్- పెట్టుబడులు మౌలిక సదుపాయాల కార్యదర్శి, గ్రామవార్డు సచివాలయాల కార్యదర్శిగా అదనపు బాధ్యతలు
సౌరభ్ గౌర్- ఐటీశాఖ, ఆర్టీజీఎస్ కార్యదర్శిగా బాధ్యతలు
యువరాజ్- పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ కార్యదర్శి
హర్షవర్ధన్- మైనార్టీ సంక్షేమశాఖ కార్యదర్శిగా బాధ్యతలు
పి.భాస్కర్- వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ కార్యదర్శి, ఈడబ్ల్యూఎస్, జీఏడీ సర్వీసెస్ అదనపు బాధ్యతలు
కె.కన్నబాబు- సాంఘిక సంక్షేమశాఖ కార్యదర్శి, గిరిజన సంక్షేమ కార్యదర్శిగా పూర్తి అదనపు బాధ్యతలు, తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల కమిషనర్ గానూ బాధ్యతలు
వినయ చంద్- పర్యాటకశాఖ కార్యదర్శిగా బదిలీ
వివేక్ యాదవ్- యువజన సర్వీసులు, క్రీడలశాఖ కార్యదర్శి
సూర్యకుమారి- మహిళా, శిశుసంక్షేమం, దివ్యాంగుల సంక్షేమ కార్యదర్శిగా బదిలీ
సి.శ్రీధర్- ఇండస్ట్రీస్ డైరెక్టర్‌గా బాధ్యతలు
జె.నివాస్- ఆర్థికశాఖ అదనపు కార్యదర్శిగా పోస్టింగ్
విజయరామరాజు- పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌గా పోస్టింగ్
హిమాంశు శుక్లా- సమాచార, పౌర సంబంధాలశాఖ డైరెక్టర్
ఢిల్లీరావు- వ్యవసాయశాఖ డైరెక్టర్‌గా పోస్టింగ్
గిరిజాశంకర్- ఆర్థికశాఖ కార్యదర్శిగా బదిలీ

# రూ.4,976 కోట్లతో గ్రామీణ రహదారులకు మహర్దశ

- 7,213 కిలోమీటర్ల మేర నిర్మాణానికి ప్రణాళిక
- 250కి మించి జనాభా ఉన్న గ్రామానికి అనుసంధానం
- మ్యాచింగ్ గ్రాంట్ తగ్గించేలా కేంద్రంతో మాట్లాడతాం
- పంచాయతీరాజ్ పనుల్లో పారదర్శకతకు ప్రత్యేక పోర్టల్
- ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించాలి
- ఏఐఐబీ, పీఆర్ అధికారులతో సమీక్షలో పవన్‌కళ్యాణ్



విజయవాడ: గ్రామాలకు రహదారుల అనుసంధానంపై ప్రత్యేక దృష్టిసారిస్తేనే ప్రగతి సాధ్యమని ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పేర్కొన్నారు. విజయవాడ క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ ఇంజినీరింగ్ విభాగం అధికారులు, ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు అధికారులతో గురువారం ఆయన సమీక్షించారు. రూ.4,976 కోట్లు నిధులతో 7,213 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి సిద్ధం చేసిన ప్రతిపాదనలు కార్యరూపం దాల్చేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం అధికారులకు దిశానిర్దేశం చేశారు. గ్రామాల్లో రహదారుల నిర్మాణం వల్ల పేదరిక నిర్మూలనతో పాటు సామాజిక, ఆర్థిక ప్రయోజనాలు మెరుగవుతాయనే విషయాన్ని అందరం గుర్తుంచుకోవా లని సూచించారు. గ్రామీణ రహదారుల నిర్మాణానికి కేంద్ర సాయం కోరదామని చెప్పారు. ఈ సందర్భంగా ఏఐఐబీ అధికారులు ఏపీ రూరల్ రోడ్డు ప్రాజెక్టు గురించి పవన్‌కు వివరిం చారు. 250కి మించి జనాభా కలిగిన ప్రతి గ్రామానికి రహదారుల అనుసంధానం చేయా ల్సిన అవసరం ఉందని తెలిపారు. 2018-19 ఆర్థిక సంవత్సరంలో మొదలైన ఈ ప్రాజెక్టు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యతతో కూడిన రహదారుల నిర్మాణం సాధ్యపడు తుందని చెప్పారు. నెలకు రూ.200 కోట్లతో రహదారుల నిర్మాణం చేపడితే ఈ ప్రాజెక్టులో అద్భుత మైన పురోగతి ఉంటుందని వివరించారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.75 కోట్ల మ్యాచింగ్ గ్రాంట్ సమకూరిస్తే బ్యాంకు రూ.125 కోట్ల రుణం మంజూరు చేస్తుందని వివరించారు.

***గత ప్రభుత్వంలో బిల్లుల చెల్లింపులో జాప్యం***

ఈ సందర్భంగా పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో బిల్లుల చెల్లిం పుల్లో తీవ్ర జాప్యం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణ ప్రక్రియ కుంటుబడిరద న్నారు. ఆ సమస్యను పరిష్కరిస్తే గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యతతో కూడిన రహదా రులు అందుబాటులోకి వచ్చేవని.. తద్వారా గ్రామీణ అభివృద్ధి సాధ్యపడేదని తెలిపారు. రాష్ట్ర గ్రామీణ రహదారి ప్రాజెక్టు ద్వారా రహదారుల నిర్మాణం, నిర్వహణ సక్రమంగా సాగేలా చూడాల్సిన బాధ్యత తీసుకుంటామని వివరించారు.

***పీఆర్ పనుల సమీక్షకు ప్రత్యేక పోర్టల్***

పంచాయతీరాజ్ శాఖ ఇంజ నీరింగ్ విభాగం పనుల్లో పారదర్శకతను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో సమీక్షించేందుకు ప్రత్యేక పోర్టల్ అభివృద్ధి చేయాలని సూచించారు. ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించేందుకు వీలుగా ఆ పోర్టల్‌లో ప్రత్యేక కాలమ్ పొందుపర్చాలని ఆదేశించారు. ఈ ప్రాజెక్టులో రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చాల్సిన 30 శాతం మ్యాచింగ్ గ్రాంటును 10 శాతానికి తగ్గించే విధంగా అవసరమైన మార్పులు చేయాలని కేంద్రం ప్రభుత్వాన్ని కోరతామన్నారు. ఈ సమావేశంలో ఏఐఐబీ అధికారులు ఫర్హాద్ అహ్మద్, అశోక్ కుమార్, శివరామకృష్ణ శాస్త్రి, పంచాయతీరాజ్ శాఖ చీఫ్ ఇంజినీర్ బాలూ నాయక్, ఏపీఆర్‌ఆర్పీ అధికారులు సి.వి.సుబ్బారెడ్డి, పి.వి.రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీతో బియ్యం, కందిపప్పు పంపిణీ: మంత్రి కొల్లు

- మచిలీపట్నం రైతుబజార్‌లో ప్రత్యేక కౌంటర్
- అన్ని రకాల సరుకులు అందించేలా ప్రణాళిక
- పౌరసరఫరాల వ్యవస్థను బలోపేతం చేస్తామని వెల్లడి



మచిలీపట్నం: పేద ప్రజలకు నాణ్యమైన వస్తువులు సరసమైన ధరలకు అందించి రాష్ట్ర పౌర సరఫరాల వ్యవస్థను పునర్నిర్మిస్తామని రాష్ట్ర గనులు, భూగర్భజల, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నం రైతుబజార్ దగ్గర ఏర్పాటు చేసిన బియ్యం, కందిపప్పు అమ్మకాల ప్రత్యేక కౌంటర్‌ను గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి ప్రారంభించారు. రేషన్ షాపులోని సరుకుల నాణ్యత, తూకంను పరిశీలించారు. పలువురు కార్డుదారులకు స్వయంగా సరుకులు అందజేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థను మళ్లీ బలోపేతం చేస్తామని, ప్రతిఒక్క లబ్దిదారుడు రేషన్ సరుకులు వినియోగించుకోవాలని సూచించారు. రేషన్ మాఫియా లేకుండా చేసే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. టీడీపీ ప్రభుత్వం బియ్యం, కందిపప్పు సహా 8 రకాల సరుకు లు అందించింది. పేదలకు కడుపు నిండా అన్నం పెట్టాలనే లక్ష్యంతో ఏర్పాటైన రేషన్ వ్యవస్థను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, బియ్యం తప్ప మరో సరుకు అందించిన పాపాన పోలేదని విమర్శించారు. రాష్ట్రంలో నేడు ప్రజా పాలన ప్రారంభమైందని, ఇక నుంచి ప్రతిఒక్కరికీ మేలు జరగబోతోందన్నారు. పేదలకు అన్ని రకాల సరుకులు అందిం చేలా ప్రణాళికలు రూపొందిస్తామని వెల్లడిరచారు. రేషన్ పంపిణీలో ఎక్కడ్కెనా అక్రమాలు చోటు చేసుకున్నా, తప్పులు జరిగినా తన దృష్టికి తీసుకురావాలని కోరారు.

# ప్రజలకు జవాబుదారీగా ఉండాలి

- అధికారులతో సమీక్షలో మంత్రి డోలా ఆదేశం

అమరావతి (చైతన్యరథం): అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని, ప్రజలకు జవాబుదారీగా ఉండాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. గురువారం నాడు వెలగపూడిలోని సచివాలయంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ, ఉద్యోగాల నియామకాల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ తదితర అంశాలపై అధికారులతో మంత్రి చర్చించారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ నియామకాల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలుపై సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని మంత్రి సూచించారు. అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉంటూ, వచ్చిన ప్రతి ఫిర్యాదు ను పరిష్కరించాలని అన్నారు. ప్రజలు ఇచ్చిన ఫిర్యాదు ఏ స్థాయిలో ఉందో తెలిపేలా, వారికి సమాచారం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఉద్యోగుల సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని మంత్రి అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి కె హర్షవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.



పుణ్యభూమి నా దేశం నమో నమామి

సంపాదకీయం

# ఇంతలోనే ఎంత మార్పు!

## వడివడిగా పారిశ్రామిక అడుగులు..

# ఆరంభం.. అదిరింది!

-నీరుకొండ ప్రసాద్

## మాటకు మాట





# సహకార వ్యవస్థ సమగ్రాభివృద్ధే లక్ష్యం

- పారదర్శక సేవలతో రైతులకు మరింత చేరువ
- రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖల మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడి
- సహకార సమాచారం మాసపత్రిక ఆవిష్కరించిన మంత్రి



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా సహకార వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. గురువారం విజయవాడ క్యాంపు కార్యాలయంలో సహకార సమాచారం పుస్తకాన్ని మంత్రి అచ్చెన్నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార వ్యవస్థను ప్రక్షాళన చేసి రైతులకు పారదర్శకంగా సేవలందించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోపరేటివ్ యూనియన్ ఆధ్వర్యంలో సహకార సమాచారం మాసపత్రిక ప్రారంభమవడం మంచి పరిణామం అన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించే వివిధ శిక్షణా కార్యక్రమాల గురించి సభ్యులు వివరించారు. సహకార సమాచారం పుస్తకాన్ని ప్రతి నెలా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సహకార సంఘాలన్నిటికీ, ప్రజాప్రతినిధులకు, సహకార బ్యాంకులకు పంపిణీ చేయనున్నట్లు యూనియన్ ప్రతినిధులు తెలిపారు. ఈ పత్రికలో సహకార సంఘాల విజయ గాథలు, సహకార సంఘాల్లో ఇటీవల పరిణామాలు, ప్రభుత్వం జారీ చేసిన జీవోలను ప్రచురిస్తామని తెలియజేశారు. అంతే కాకుండా రాష్ట్ర సహకార యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని నాలుగు సహకార శిక్షణా కేంద్రాల్లో కోఆపరేటివ్ మేనేజ్మెంట్‌లో ఆరు నెలల డిప్లమో కోర్సులు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు ఆదిమూలం వెంకటేశ్వరరావు, సెక్రటరీ సిహెచ్ వి రామారావు, ట్రెజరర్ సోమేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ ఎం రామ్మోహన్రావు, రామదాసు శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ వి. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థలకు రూ.250 కోట్లు

- పయ్యావుల కేశవ్ తొలి సంతకం
- ఆర్థిక మంత్రిగా బాధ్యతల స్వీకరణ

అమరావతి: సచివాలయం రెండవ భవనంలో గురువారం రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రిగా పయ్యావుల కేశవ్ బాధ్యతలు స్వీకరిం చారు. అనంతరం స్థానిక సంస్థలకు మొదటి విడతగా 15 ఆర్థిక సంఘం నిధులు రూ.250 కోట్లను విడుదల చేస్తూ దస్త్రంపై తొలి సంతకం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వివిధ గ్రామ పంచాయతీలకు ఈ నిధులను విడుదల చేయడం జరిగిందని పయ్యావుల పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్‌కుమార్, కార్యదర్శులు కె.వి.వి.సత్యనారాయణ, జానకి, వినయ్‌చంద్, స్టేట్ ట్యాక్సెస్ చీఫ్ కమిషనర్ గిరిజా శంకర్, ఆర్థిక శాఖ స్పెషల్ సెక్రటరీ కె.ఆదినారాయణ, ట్రెజరీస్ డైరెక్టర్ మోహన్ రావు, ఏపీజీఎల్ఐ డైరెక్టర్ శ్రీనివాస్ తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సంబంధిత శాఖల అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఎర్రచందనం దొంగలను వదిలేది లేదు

- కేంద్రమంత్రి బండి సంజయ్



తిరుమల: శ్రీవారి ఆస్తులకు పంగనామాలు పెట్టిన నయవంచకులు పోయారని కేంద్రహోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఇప్పుడు స్వామివారికి నిత్యం సేవ చేసే రాజ్యం వచ్చిందని చెప్పారు. గురువారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం ఆయన మాట్లాడారు. ఏపీలో గత వైసీపీ ప్రభుత్వ పాలకులు వీరప్పన్ వారసులని వ్యాఖ్యానించారు. ఎర్రచందనం పేరుతో జాతీయ సంపదను దోచుకున్నారు. ఆ డబ్బుతో రాజకీయాలను శాసించే స్థాయికి చేరుకున్నారు. ఎర్రచందనం దొంగలను వదిలిపెట్టేదే లేదు. గత అరాచక ప్రభుత్వంలో స్వామివారి నిధులను పక్కదారి పట్టించి తిరుమలను రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారు. ఇతర మతస్తులకు పెత్తనం అప్పగించడం వల్లనే తిరుమలలో ఇన్ని అనర్థాలు జరిగాయి. శేషాచలం కొండల్లో ఎర్రచందనం దోపిడీపై నివేదిక కోరతాం. దాని ఆధారంగా జాతీయ సంపదను దోచుకున్న వారిపై చర్యలు తీసుకుంటాం. ఎర్రచందనం అక్రమ రవాణాపై గతంలోనే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, తిరుపతి బీజేపీ నాయకులు అనేక పోరాటాలు చేశారు. తిరుమల కొండ మీద అరాచక పాలన ముగిసింది. ఇన్నాళ్లు భక్తులు ఎదుర్కొన్న సమస్యలు తొలగి పరిస్థితులు చక్కబడ్డాయి. స్వామివారి ఆస్తుల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటాం. దేశాన్ని విశ్వగురువుగా చేసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారు. ఆయన సారథ్యంలో భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతోందని బండి సంజయ్ అన్నారు.

# రేషన్ బియ్యం దందాలో ఐదుగురు ఐపీఎస్‌లు

విచారణ తర్వాత చర్యలుంటాయన్న మంత్రి నాదెండ్ల

- రైతుబజార్లలో రాయితీపై బియ్యం, కందిపప్పు కౌంటర్ ప్రారంభించిన మంత్రి
- రాబోయే రోజుల్లో పంచదార, చిరుధాన్యాలు, రాగిపిండి కూడా రాయితీ ధరకు



అమరావతి(చైతన్యరథం): రేషన్ బియ్యం అక్రమ తరలింపులో ఐదుగురు ఐపీఎస్‌ల పాత్ర ఉందని ఏపీ పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాకినాడలో 43,249 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం సీజ్ చేశామని తెలిపారు. పేదలకు అందాల్సిన బియ్యాన్ని పక్కదోవ పట్టించేవారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. విచారణ పూర్తి అయ్యాక తప్పకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయిలో అన్యాయం జరగకూడదని.. పీడీయస్ బియ్యం పేదలకే అందాలని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. విజయవాడ ఏపీఐఐసీ కాలనీలోని రైతు బజార్లో రాయితీపై నాణ్యమైన బియ్యం, కందిపప్పు పంపిణీ చేసే మొదటి కౌంటర్‌ను నాదెండ్ల మనోహర్ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, పౌరసరఫరాలశాఖ, కృష్ణా జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలతో సామాన్యులకు నిత్యావసర సరుకులను రాయితీపై అందించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ... ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. హోల్ సేల్ దుకాణదారులు, రిటైల్ వర్తకులు కూడా రూ.160కే నాణ్యమైన కిలో కందిపప్పును అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. రైతు బజార్లలో ఒక్కొక్కరికి కిలో కందిపప్పు, 5 కిలోల బియ్యం చొప్పున అందిస్తామన్నారు. ప్రజలు దీనిని ఉపయోగించుకోవాలని సూచించారు. 784 రైతు బజార్ల ద్వారా కందిపప్పు, బియ్యం తక్కువ ధరకు అందిస్తున్నామన్నారు. రైతు బజారే కాదు.. అన్ని పెద్ద మాల్స్‌లో కూడా కందిపప్పు అందుబాటులో ఉంచామని చెప్పారు. రాబోయే రోజుల్లో రైతు బజార్లలో మిల్లెట్స్, పంచదార, రాగి పిండి, తక్కువకు ఇస్తామని తెలిపారు. బియ్యం కూడా బయటి మార్కెట్ కన్నా తక్కువకే ఇస్తున్నామని చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతుకు, వినియోగదారులకి మేలు జరగాలనేది మా ఆకాంక్ష అని మంత్రి అన్నారు.




ఇటీవల రైతులను కలిసిన సమయంలో వారి బాధలు చెప్పారన్నారు. ధాన్యం కొనుగోలులో కూడా రైతుకు అన్యాయం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం 36 వేల కోట్లు పౌరసరఫరాల కార్పొరేషన్ ద్వారా అప్పు తీసుకుని ఏమి చేసిందో తెలియదన్నారు. రైతులకు రూ.1600 కోట్లు బకాయి పెట్టి వెళ్లారని అన్నారు. సీఎం, డిప్యూటీ సీఎం సహకారంతో వెయ్యి కోట్లు రైతులకు ఇచ్చామని తెలిపారు. మిగిలిన ఆరు వందల కోట్లు త్వరలో ఇస్తామని వెల్లడించారు. ఇటీవల ధరల గురించి సీఎం సమక్షంలో సమీక్ష జరిగిందని.. ధరల స్థిరీకరణపై సీఎం సానుకూలంగా స్పందించారన్నారు. రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా దాడులు చేస్తూ నియంత్రణ చేస్తున్నామన్నారు. రైస్ మిల్లర్లు కూడా ప్రభుత్వానికి సహకరిస్తామని హామీ ఇచ్చారన్నారు.

# వి.ఎం.సి లో జరిగిన నిధుల దుర్వినియోగం పై విచారణ జరిపిస్తాం

- ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)
- 4వ డివిజన్ లో పలు సిసి రోడ్లకు శంకుస్థాపన
- నోవోటెల్ హెూటల్ వైపు సర్వీసు రోడ్డు పరిశీలన
- పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకి అదేశాలు



విజయవాడ (చైతన్యరథం) : విజయవాడ నగర పాలక సంస్థలో 2014 నుంచి 2019 వరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిధులు మిగలాలని ఆ రోజు చేపట్టిన కార్యక్రమాల వల్లే మిగులు బడ్జెట్ వచ్చింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే వున్న పరిస్థితుల్లో కూడా సిసి రోడ్ల నిర్మాణ పనులు చేపట్టడానికి ఆ మిగులు బడ్జెటే కారణమని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. 4వ డివిజన్ లో భారతీ నగర్ 6వ రోడ్ కు, శ్రీనగర్ కాలనీలో వివేకానంద రోడ్ లో నిర్మాణం చేయనున్న సిసి రోడ్లకు గురువారం ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు తో కలిసి కొబ్బరి కాయలు కొట్టి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు.

భారతీనగర్ 6వ రోడ్ లోని సౌభాగ్య గ్రాండ్ అపార్ట్మెంట్స్ వాసులు సిసి రోడ్ శాంక్షన్ చెప్పినందుకు ఎంపి కేశినేని శివనాథ్ , ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ , కార్పొరేటర్ జాస్తి సాంబశివరావులను శాలువాలతో సత్కరించారు. వివేకానంద రోడ్ లో సిసి రోడ్ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు వచ్చిన ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ లను టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పరకాల పట్టాభిరామ్ మర్యాద పూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ.. 2014 నుంచి 2019 వరకు విజయవాడ నగర పాలక సంస్థ ఎంత బ్రహ్మాండంగా పనిచేసిందో తెలుసు. నగరంలో ఎన్నో చక్కటి రోడ్లు నిర్మించుకోవటం జరిగింది. జగన్ పాలనలో ఒక తట్టెడు మట్టి కూడా వేయలేదు. 2019 నుంచి 2023 వరకు నగరపాలక సంస్థలో నిధుల దుర్వినియోగం జరిగింది. దాని పై కూడా విచారణ జరగాలి..త్వరలోనే విచారణ జరిపిస్తామన్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ నుంచి నిడమానరు వరకు ఫ్లై ఓవర్ నిర్మాణం జరగబోతుంది. దానికి సంబంధించి టెండర్లు కూడా పిలవబోతున్నామని తెలిపారు. ఈ ఫ్లై ఓవర్ నిర్మాణం జరిగితే నగర వాసుల ట్రాఫిక్ కష్టాలు చాలా వరకు తీరతాయన్నారు.

జాప్యం చేస్తే సహించను... అలాగే నోవోటెల్ వైపు గల సర్వీస్ రోడ్ పనులను ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు, 4వ డివిజన్ కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు,ఎన్.హెచ్.ఎ.ఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ పార్వతీశం, ఎ.డి శివప్రసాద్, ఎ.ఈ మురళీకృష్ణతో కలిసి పరిశీలించారు. పనుల జాప్యం గురించి కాంట్రాక్టర్ రాఘవేంద్రను ఎంపి కేశినేని శివనాథ్ అడగ్గా విద్యుత్ స్తంబాల మార్పు పనులు పెండింగ్ వుందని తెలిపారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ పార్వతీశం జరుగుతున్న పనులు ఏ దశలో వున్నాయో వివరించారు. విద్యుత్ అధికారులకు సమన్వయ లోపం లేకుండా పనులు ఆలస్యం చేయకుండా ఐదు రోజుల్లో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఇన్‌చార్జ్ డాక్టర్ ఎ.మహేష్, జోనల్ కమిషనర్ -3 ఎస్.శివరామకృష్ణ, ఈఈ-3 జి. సామ్రాజ్యం, కార్పొరేటర్లు ముమ్మనేని ప్రసాద్, చెన్నుపాటి ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# ధరలు తగ్గించి పేదలకు ఊరటనివ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

- చిలకలూరిపేట రైతుబజారులో రాయితీపై కందిపప్పు, బియ్యం
- రాయితీపై కందిపప్పు, బియ్యం పంపిణీ చేసిన టీడీపీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి, కలెక్టర్ అరుణ్‌బాబు



చిలకలూరిపేట (చైతన్యరథం) : రాష్ట్రంలో అయిదేళ్ల వైకాపా పాలనలో అడ్డుఅదుపు లేకుండా పెరిగి పోయిన ధరలు తగ్గించి పేద ప్రజలకు సాధ్యమైనంత ఊరట కలిగించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వం లక్ష్యమని స్పష్టం చేశారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ఆ మేరకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నెలలో నిలబెట్టుకుని ప్రజాప్రభుత్వం అని నిరూపించుకుంటున్నామన్నారు. గురువారం చిలకలూరిపేట రైతుబజారులో రాయితీపై కంది పప్పు, బియ్యం విక్రయాలను కలెక్టర్ అరుణ్‌బాబుతో కలసి ప్రారంభించారు ప్రత్తిపాటి పుల్లారావు . ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నిత్యావసరాల ధరలపై ఎన్నికల్లో చంద్రబాబు చెప్పిన మాట మేరకే భాగంగా బహిరంగ మార్కెట్‌లో రూ.180 ఉన్న కందిపప్పును రూ.160కి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో మరిన్ని వస్తువుల విషయంలోనూ ఈ ఊరట కలిగిస్తామన్నారు. ప్రజలందరికీ కావాల్సిన నిత్యావసరాల ధరలను దశలవారీగా తగ్గించేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. అందులో భాగంగానే రైతుబజార్లలో కందిపప్పు, బియ్యం విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీంతో పాటు ధరల నియంత్రణ కోసం మిల్లర్లు, వ్యాపా రులతో సమావేశాన్నీ ఏర్పాటు చేశామన్నారు ప్రత్తిపాటి. తొలిదశలో కందిపప్పుపై కిలోకి రూ.21 తగ్గించామని, నాణ్యమైన స్టీమ్డ్ రైస్(బీపీటీ, సోనా మసూరి) కిలో రూ.49, ముడిబియ్యం కిలో రూ.48 చొప్పున ప్రత్యేక కౌంటర్ ద్వారా విక్రయిస్తున్నట్లు తెలిపారు.

ఒకరికి 5కిలోల బియ్యం, కిలో కందిపప్పు ఇస్తారని, ప్రజలంతా ఈ సౌకర్యం ఉపయోగించుకోవాలని కోరారు. ప్రతిపేదకు మూడు పూటలా కడుపునిండా అన్నం పెట్టాలన్నది సీఎం సంకల్పం అని, అందులో భాగంగానే కూటమి ప్రభుత్వం వచ్చిన నెలలోనే 10రకాల సమస్యలు పరిష్కరించడం తో పాటు పలు హామీలను అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదని కొనియాడారు ప్రత్తిపాటి. కందిపప్పు, బియ్యంపైన నిర్ణయించిన ధరలకే విక్రయించాలని లేదంటే చర్యలు తప్పవనీ హెచ్చరించారు. అనంతరం మాట్లాడిన కలెక్టర్ అరుణ్‌బాబు మార్కెట్ ధర కంటే తక్కువకే కందిపప్పు, బియ్యం పంపిణీ చేస్తున్నామని... ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ధరల నియంత్రణ కోసం ఎంపిక చేసిన రైతు బజార్లలో కందిపప్పు, బియ్యం విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేశామ ని తెలిపారు. మాల్స్ తో పాటు లేఅవుట్లలోనూ ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే విక్రయించాలని అన్నారు. బయట మార్కెట్ తో పోల్చుకుంటే మంచి నాణ్యమైన కందిపప్పు, బియ్యాన్ని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. కందిపప్పు, బియ్యం ధరలు సామాన్యులకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపడతామని చెప్పారు.

## కూటమి ప్రభుత్వంలో అభివృద్ధికి తొలి మెట్టు ఉచిత ఉచిత విధానం



- సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన భవన నిర్మాణ కార్మికులు

కాకినాడ (చైతన్యరథం): ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానంతో రాష్ట్ర అభివృద్ధికి తొలిమెట్టని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. ఉచిత ఇసుక విధానంపై గురువారం గ్లాస్ హౌస్ సెంటర్ నందు భవన నిర్మాణ కార్మికులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ.. భవన నిర్మాణ మరియు సంబంధిత రంగాల్లో గత వైసిపి ప్రభుత్వం జగన్ యొక్క స్వలాభం కోసం సిమెంటు మరియు ఇసుక ధరలు విపరీతంగా పెంచడం వల్ల నిర్మాణరంగం కుదేలైందని, గత ఐదు సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోలేదని, నేడు ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టగానే ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేసిందని, పేద బడుగు బలహీన వర్గాలు దిగువ మధ్యతరగతి మరియు మధ్యతరగతి వారి సొంత ఇంటి కల నెరవేర్చాలని ఆశయంతో ఇసుక ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.ఎన్.టి.యు.సి. జిల్లా అధ్యక్షులు గదుల సాయిబాబా, మల్లాడి గంగాధరం, గ్రంధి బాబ్జి, బచ్చు శేఖర్, దంగేటి సతీష్, చింతలపూడి రవి, అమలకంటి బలరాం, నెల్లి రమణ, రెడ్డిం సత్తిబాబు, మరియు భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## డెక్కన్ క్రానికల్ ది బాధ్యతారహిత్యం

- ఆధారాలు లేకుండా కథనాలు రాయడం సరికాదు
- టీడీపీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు



వినుకొండ (చైతన్యరథం): విశాఖ స్టీల్ ప్లాంట్ పై డెక్కన్ క్రానికల్ ఇంగ్లీష్ పత్రిక ప్రచురించిన వివాదా స్పదమైన కథనంపై వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు బుధ వారం స్పందిం చారు. ఎలాంటి ఆధారాలు లేకుండా డెక్కన్ క్రానికల్ పత్రిక కథనాలు రాయడం సరికాదని, డెక్కన్ క్రానికల్ ది బాధ్యతారాహిత్యం అని ఎమ్మెల్యే జీవీ ఎద్దేవా చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పై తప్పుడు వార్తలు రాస్తూ రాజకీయ లబ్ధి కోసం వేలాది మంది కార్మికులను శోభకు గురిచేసిన డెక్కన్ క్రానికల్ పై చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. ఏపీ ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ పై యూటర్న్ తీసుకుందని డెక్కన్ క్రానికల్ పత్రిక తప్పుడు కథనం ప్రచురించి ప్రజల్లో అభద్రతాభావాన్ని సృష్టించడం చట్ట విరుద్ధమన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ తన పూర్వ వైభవాన్ని తిరిగి పొందేలా ఎన్డీఏ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు. విశాఖ బ్రాండ్ ఇమేజ్ను దెబ్బతీసేందుకు డెక్కన్ క్రానికల్ నీలి మీడియా పక్షాన చేరిందని ఆయన మండిపడ్డారు. టీడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ పబ్లిక్ సెక్టర్ లోనే కొనసాగించేలా కృషి చేస్తున్నామని మాట్లాడితే, కూటమి ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ పై యూటర్న్ తీసుకుందని డెక్కన్ క్రానికల్ నీలి మీడియా తప్పుడు వార్తలు రాయటం సరికాదన్నారు. అందరి మనోభావాలతో కూడుకున్న శాఖ ఉక్కు ప్లాంట్ పై ఇలాంటి సమయంలో దుష్ప్రచారం చేయటం దురదృష్టకరమని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ భూములతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేద్దామనుకున్న జగన్ రెడ్డి ఇటువంటి వార్తలు తీసుకొస్తున్నారని ఆరోపించారు. ఈ విధంగా తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయడంపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.



పల్నాడులో శాంతిభద్రతలను పరిరక్షించేందుకు అసాంఘిక శక్తులను ఉక్కుపాదంతో అణిచివేయాలని కోరుతూ జిల్లా ఎస్పీ మల్లికాగార్గ్‌ని గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్.



ఇటీవల కుడిచేతికి శస్త్రచికిత్స చేయించుకుని గుంటూరులోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణను గురువారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పరామర్శించారు.

# సామాన్యులకు అందుబాటులో బియ్యం, కందిపప్పు

## - రైతు బజార్‌లో పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్



గుంటూరు (చైతన్యరథం): సామాన్యులకు అందుబాటులో బియ్యం, కందిపప్పు అందించడం శుభపరిణామమని, ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు గురువారం గుంటూరులోని రైతుబజార్ లో ఈ పథకాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సామాన్యులకు అందుబాటులో కందిపప్పు, బియ్యం ధరలు ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పౌర సరఫరాల శాఖ ద్వారా మిల్లర్ల నుంచి హెూల్ సెల్‌గా ప్రాసెస్ చేసి అందిస్తున్నారని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. బహిరంగ మార్కెట్లో కందిపప్పు ధర రూ.180 నుండి రూ.200లుగా ఉందని, ఈ షాపుల ద్వారా కేజీ రూ.160 రూపాయలకే అందజేస్తున్నారని తెలిపారు. బహిరంగ మార్కెట్ లో కేజీ బియ్యం ధర రూ.55 నుంచి రూ.60గా ఉంటే ఈ షాప్ ల ద్వారా కేజీ రూ.48 లకే అందజేస్తున్నారని అన్నారు. గుంటూర్ నగరంలో 17 షాపుల ద్వారా కందిపప్పు బియ్యం తక్కువ ధరకు అందిస్తున్నారని, సామాన్యులకు ముఖ్యమంత్రి చంద్రబాబు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అందిస్తున్న చిరుకానుకను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం రైతు బజార్ ను పరిశీలించిన ఆయన పారిశుద్ధ్యం పనులు చేపట్టాలని ఆదేశించారు. రైతు బజార్ అభివృద్ధి పనులు చేపట్టేందుకు కావాల్సిన డీపీఆర్ లను సిద్ధం చేయాలని, పార్కింగ్ ఇతర స్థలాల క్రమబద్ధీకరణ చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారులు, రైతు బజార్ ఎస్టేట్ అధికారి, 4వ వార్డ్ అధ్యక్షులు రబ్బాని, కొనకళ్ళ సత్యం, కుద్దూస్, వేల్పూరు కిరణ్,అల్లం బాజీ తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైద్యం విషయంలో వెనక్కి తగ్గేది లేదు

**- ప్రతి పేదకు మెరుగైన విద్య. నాణ్యమైన వైద్యం అందాల్సిందే**

**- ప్రభుత్వాసుపత్రులకు వచ్చేవారంతా పేదలేనని డాక్టర్లు గుర్తుంచుకోవాలి**

నరసరావుపేట (చైతన్యరథం): ప్రభుత్వాసుపత్రులకు వచ్చేదంతా పేదలేనని, వారికి మెరుగైన వైద్యం అందించే విషయంలో అధికారులు, డాక్టర్లు నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఊరుకోనని నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు అన్నారు. నరసరావుపట మండలం కోటప్పకొండలోని ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ ఆకస్మికంగా తనఖీ చేశారు. ఆస్పత్రిలో వైద్యులు నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవన్నారు. గత ప్రభుత్వంలో ప్రజావ్యవస్థల్ని నిర్వీర్యం చేశారని, ఇప్పుడు అలా ఉంటామంటే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. ప్రజలకు మెరుగైన విద్య, నాణ్యమైన వైద్యం అందించే విషయంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడూ కఠినంగా ఉంటుందనే విషయాన్ని అంతా గుర్తుంచుకోవాలని ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు సూచించారు.



# తూర్పు నియోజకవర్గంలోని అన్ని సమస్యలను పరిష్కరిస్తాం

**- కార్పొరేషన్లో వైకాపా నిధులు అవకతవకలపై విచారణ చేస్తాం**

**- 30.48 లక్షలతో రోడ్ల పనులకు శంకుస్థాపన చేసిన కేశినేని శివనాథ్, గద్దె రామ్మోహన్**



విజయవాడ తూర్పు (చైతన్యరథం): నియోజకవర్గంలోని అన్ని సమస్యలను పరిష్కరిస్తామని, అవసరమైతే కేంద్రం నుంచి నిధులను తెచ్చి సమస్యలను పరిష్కరిస్తామని, 2019-23 మధ్య కాలంలో కార్పొరేషన్లో జరిగిన నిధులు అవకతవకలపై విచారణ జరిపిస్తామని విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. గురువారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 4వ డివిజన్లో రూ.19.98 లక్షలతో శ్రీనగర్ కాలనీ మెయిన్ రోడ్డు, రూ.10.50 లక్షలతో భారతీనగర్లో 6వ రోడ్డు పునర్నిర్మాణ పనులకు ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఇన్చార్జీ కమీషనర్ డా.ఎ.మహేష్‌లు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం నోవోటెల్ వైపు గల సర్వీసు రోడ్ నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.

ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ.. విజయవాడ కార్పొరేషన్ ఖజానాలో నిధులు మిగలాలి అని 2014-19 చంద్రబాబు నాయుడు పనిచేశారన్నారు. 2019-23 లో వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయంలో కార్పొరేషన్ నిధులు మళ్ళింపు జరిగిందని దానిపై విచారణ జరిపిస్తామన్నారు. విజయవాడ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని, అవసరమైతే కేంద్రం నుంచి నిధులు తీసుకువచ్చి నగరాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. నిధులు కొరత ఉన్నా అభివృద్ధిని ఆగనివ్వమని చెప్పారు. భారతీనగర్ లో అన్ని రోడ్లను అభివృద్ధి చేస్తామన్నారు. సిద్ధార్థ మెడికల్ కళాశాల నుంచి నిడమానూరు వరకు ఫ్లైవోవర్ నిర్మాణ పనులు కూడా త్వరలో టెండర్లు పిలుస్తామని చెప్పారు.

ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ.. 2014-19 సంవత్సరంలో అధికారంలో ఉన్నప్పుడు ఉద్యోగుల జీతాల భారం కార్పోరేషన్‌పై పడకుండా ప్రభుత్వ ఖజానా ద్వారా చెల్లించేందుకు చంద్రబాబునాయుడు ప్రత్యేకంగా ఉత్తర్వులు జారీ చేశారన్నారు. దాని ఫలితమే రాష్ట్రంలోని అన్ని కార్పోరేషన్లల్లో నిధుల కొరతతో ఇబ్బందులు పడుతున్నా విజయవాడ మున్సిపల్ కార్పోరేషనుకు ఆ ఇబ్బంది లేదన్నారు. ఆ నిధులతో నగరంలోని రోడ్లను నిర్మాణం చేసుకుంటున్నామని చెప్పారు. ఈ డివిజన్లో రోడ్లు పూర్తిగా దెబ్బతిని ప్రజలు ఇబ్బందులు పడుతున్నా, తెదేపా అభిమానులు ఈ ప్రాంతంలో అధికంగా ఉన్నారనే అక్కసుతో మున్సిపల్ అధికారులకు రోడ్లు నిర్మాణం చేయాలని చెప్పినా, ఇక్కడ రోడ్లు నిర్మాణం చేయనివ్వకుండా గత ప్రభుత్వంలోని కొందరు అడ్డుపడ్డారన్నారు. తాము పార్టీలతో సంబంధం లేకుండా అన్ని ప్రాంతాలను సమంగా అభివృద్ధి చేస్తామన్నారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో సమస్యలను నూటికి నూరు శాతం పరిష్కరిస్తామన్నారు. అభివృద్ధి పనులకు అవసరమైతే కేంద్రం నుంచి ఎంపీ కేశినేని శివనాథ్ సహకారంతో నిధులు తీసుకువచ్చి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. స్ట్రామ్ వాటర్ పథకంలో భాగంగా మిగిలిన నిధులను కూడా తీసుకువచ్చి డ్రైనేజీ పనులను పూర్తి చేస్తామని చెప్పారు.

ఇన్చార్జీ కమిషనర్ మహేష్ మాట్లాడుతూ.. 10.5 లతో ఇక్కడ రోడ్డు నిర్మాణం చేస్తున్నామన్నారు. గతంలో ఈ రోడ్డుపై వర్షం నీరు నిల్వ ఉండేదని చెప్పారు. ఈ రోడ్డు పునర్నిర్మాణ పనులు చేపట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో కొమ్మారెడ్డి పట్టాభి, కార్పొరేటర్లు జాస్తి సాంబశివరావు, ముమ్మనేని ప్రసాద్, చెన్నుపాటి ఉషారాణి, చెన్నుపాటి గాంధీ, జోనల్ కమీషనర్ ఎస్.శివరామకృష్ణ, ఈఈ జి. సామ్రాజ్యం, ప్రాజెక్ట్ డైరెక్టర్ పార్వతీశం, ఎ.డి శివరామప్రసాద్, ఏ.ఈ మురళీకృష్ణ తదితరులు ఉన్నారు.

# పట్టిసీమతోనే కృష్ణా డెల్టా సస్యశ్యామలం

**- సాగునీటి సంఘాల సమాఖ్య అధ్యక్షుడు ఆళ్ల గోపాలకృష్ణారావు**

**- జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడుకు అభినందన**



విజయవాడ (చైతన్యరథం) : పట్టిసీమ నుంచి కృష్ణా డెల్టాకు గోదావరి జలాలను అందించటంతోనే కృష్ణా డెల్టా సస్యశ్యామలం అయిందని రాష్ట్ర జలవనరుల శాఖ ఎపెక్స్ కమిటీ మాజీ సభ్యులు, సాగునీటి వినియోగదారులు సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ల వెంకట గోపాల కృష్ణారావు అన్నారు. విజయవాడ ప్రకాశం బ్యారేజ్ దిగువన కృష్ణా తూర్పు డెల్టా రెగ్యులేటర్ నుంచి కృష్ణా డెల్టాకు బుధవారం జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు సాగునీటిని విడుదల చేసిన విషయం తెలిసిందే. కృష్ణాతూర్పు డెల్టా ప్రాజెక్ట్ కమిటీ మాజీ ఛైర్మన్ గుత్తా శివరామకృష్ణ, కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ మైనేని ముర ళీకృష్ణతో కలిసి ఆళ్ల మంత్రిని సత్కరించారు. కృష్ణా డెల్టాకు నీటి విడుదలను పురస్క రించు కుని గురువారం సాయంత్రం విజయవాడ సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో మెట్టమొద టిసారిగా కె.ఎల్.రావు సూచనతో 2015లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టిసీమ ద్వారా కృష్ణా-గోదావరి నదులను అనుసంధానం చేశారని గుర్తుచేశారు. 2015 నుంచి 2019 వరకు కృష్ణా డెల్టాలోని ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం, పశ్చిమగోదావరి జిల్లాలలోని 13 లక్షల ఎకరాలలో ఉన్న వరి, చేపల చెరువులు, రొయ్యల చెరువులకు సాగునీరు ఇవ్వటం వల్ల రైతులకు 45 వేల కోట్లు ఆదాయం రావటమే కాకుండా భారతదేశ జీడీపీలో కృష్ణా జిల్లా రెండవస్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో పట్టిసీమను గాలికి వదిలివేసిందని, కనీసం పంపులను ఓవర్ ఆయిలింగ్ చేయకుండా కృష్ణా ఎగువ భాగం నుంచి వచ్చే జలాలను పులిచింతలలో నిల్వ చేయకుండా అసమర్థ నీటి యాజమాన్యంతో కృష్ణాడెల్టాను ఎండబెట్టారని విమర్శించారు. తిరిగి కూటమి అధికారం లోకి వచ్చిన వెంటనే సమీక్షించి పట్టిసీమ పంపులను సమాయత్తం చేసి ఈ నెల 3న పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను పోలవరం కుడి ప్రధాన కాలువకు విడుదల చేశా రన్నారు. కృష్ణాడెల్టాలోని తాగునీటికి, వరినారుమళ్లకు నీటిని విడుదల చేయటం పట్ల కృష్ణా డెల్టా రైతాంగం తరపున మంత్రికి అభినందనలు తెలిపారు.

# పేదల ప్రభుత్వం మాది !

**- సామాన్యులకు అందుబాటులో నిత్యావసర సరుకుల ధరలు ఉంచటమే లక్ష్యం**

**- రైతుబజారులో తక్కువ ధరలకు బియ్యం, కందిపప్పు**

**- విక్రయ ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు**



కొత్తపేట (చైతన్యరథం): పేదల పక్షాన నిలబడి ప్రజా పాలన అందించేదే కూటమి ప్రభుత్వం అని కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు అన్నారు.కొత్తపేట, రావులపాలెం రైతు మార్కెట్ లలో తక్కువ ధరకి బియ్యం కందిపప్పు విక్రయించే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం హయాంలో నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటి పేదలు ఇబ్బందులు పడినా పట్టించుకునే నాథుడే లేకపోయారని గుర్తుచేశారు.ఆ ఇబ్బందులను తొలగించుకునేందుకే చరిత్రలో లేని విధంగా కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించారని తెలిపారు.వారి ఆశాలకు అనుగుణంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అందులో భాగంగానే నిత్యావసర సరుకులైన బియ్యం,కందిపప్పు తక్కువ ధరలకు అందించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు.అందరికీ అందుబాటులో ఉండేలా నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం కందిపప్పు కిలో బయట మార్కెట్లో 181 రూపాయి ఉంటే 160 రూపాయలకే అందేలా అలానే 52.40 రూపాయలు ఉండే 48 రూపాయలకు, 55.85 రూపాయలు ఉండే స్టీమ్డ్ బియ్యాన్ని 49 రూపాయలకే అందించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు.రానున్న రోజుల్లో మరిన్ని ధరలు తగ్గించి పేదల పక్షాన నిలబడే ప్రభుత్వంగా చాటుకుంటామని సత్యానందరావు తెలిపారు.ఈ కార్యక్రమం లో బూసి జయలక్ష్మి భాస్కరరావు,ఆకుల రామకృష్ణ,కంఠంశెట్టి శ్రీనివాస్, చిలువూరి సతీష్ రాజు, గుత్తుల పట్టాభి రామయ్య, ధరణాల రామకృష్ణ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# త్వరలో పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న కేంద్రం

## ఆర్థికవేత్తలతో ప్రధాని మోదీ భేటీ..!



ఢిల్లీ : త్వరలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌కు బడ్జెట్ సమర్పించనున్నది. ఈ క్రమంలో దేశంలోని ప్రముఖ ఆర్థికవేత్తలు, వివిధ రంగాలకు చెందిన నిపుణులతో ప్రధాని నరేంద్ర మోదీ గురువారం భేటీ అయ్యారు. సమావేశానికి ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సైతం హాజరయ్యారు. ఈ నెల 23న కేంద్రం పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నది. ఈ సాధారణ బడ్జెట్‌లో పరిశ్రమలతో పాటు మధ్య తరగతి, దిగువ తరగతి ప్రజలపై భారీ ఆశలే పెట్టుకున్నారు. వాస్తవానికి, మరింత ఎక్కువ పెట్టుబడులను రాబట్టేందుకు కేంద్రం ఆర్థిక సంస్కరణలను వేగవంతం చేయాలని భావిస్తున్నది. గత పార్లమెంట్ సమావేశాల సమయంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయ సభలను ఉద్దేశించి మాట్లాడుతూ.. మోదీ 3.0 ప్రభుత్వం సంస్కరణలను వేగవంతం చేయనుందని చెప్పారు. పెట్టుబడులు రాబట్టడం ద్వారా వృద్ధిరేటు, ఉపాధి అవకాశాలను పెంచేందుకు ప్రభుత్వం వ్యూహం సిద్ధం చేస్తున్నది. అయితే, ఏ రంగంలో ఏ స్థాయిలో సంస్కరణలు అవసరమో ఆయా రంగాల నిపుణుల నుంచి అభిప్రాయాలను సేకరించాలని ప్రధాని మోదీ భావించినట్లు తెలుస్తున్నది. 2047 నాటికి మోదీ సర్కారు భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నది. సాధారణ బడ్జెట్ ద్వారా అభివృద్ధి చెందిన భారతదేశానికి ప్రభుత్వం రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేయాలని.. ఇందుకోసం ప్రత్యేకంగా మౌలిక సదుపాయాల రంగంలో ప్రత్యేక కృషి అవసరమని భావించారు.

ఇక భేటీలో అభివృద్ధి చెందిన భారతదేశానికి సంబంధించిన రోడ్‌మ్యాప్‌పై నిపుణుల నుంచి ప్రధాని సూచనలు కూడా తీసుకోనున్నారు. ఆర్థికవేత్తలతో పాటు వివిధ రంగాలకు చెందిన నిపుణులు సైతం పేద, మధ్య దిగువ మధ్యతరగతి ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. దాంతో ఆదాయపు పన్ను, గృహ రుణాల విషయంలో మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి వర్గాలకు ఊరట కల్పించాలని ప్రభుత్వం యోచిస్తోంది. పేదల కోసం కొత్త పథకాన్ని ప్రారంభించే యోచనలో ఉన్నట్లు తెలుస్తున్నది. మధ్యతరగతి, దిగువ మధ్య తరగతులకు అందించాల్సిన ఉపశమనంపై సైతం నిపుణుల అభిప్రాయాలను తీసుకోనున్నట్లు తెలుస్తున్నది.

## సైనాతో బ్యాడ్మింటన్ ఆడిన రాష్ట్రపతి



ఢిల్లీ : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సరికొత్తగా బ్యాడ్మింటన్ ఆడుతూ కనిపించారు. రాష్ట్రపతి భవన్‌లో స్టార్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్(34)తో ద్రౌపది ముర్ము (66)సరదాగా బుధవారం సాయంత్రం బ్యాడ్మింటన్ ఆడారు. అందుకు సంబంధించిన చిత్రాలను స్వయంగా ద్రౌపది ముర్ము సోషల్ మీడియా వేదికగా పంచుకోవడం విశేషం. ఈ సందర్భంగా మన మహిళా ఆటగాళ్లు ప్రపంచ క్రీడా వేదికలపై మంచి ప్రభావాన్ని చూపుతున్నారని గుర్తు చేశారు. అయితే వీరిద్దరూ ఆడిన స్నేహపూర్వక మ్యాచ్ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వెలుగులోకి వచ్చిన వీడియోలో అధ్యక్షురాలు ద్రౌపది ముర్ము అద్భుతంగా మ్యాచ్ ఆడారు. ఎందుకంటే సైనా నెహ్వాల్‌తో మ్యాచ్ ఆడటం అంత సులభం కాదు. కానీ మ్యాచ్ సమయంలో అధ్యక్షురాలు ద్రౌపది ముర్ము బ్యాడ్మింటన్ ప్రాక్టీస్ ఉన్నట్లుగా ఆడుతూ కనిపించారు. ఈ వీడియో చూసిన నెటిజన్లు రాష్ట్రపతి చాలా బాగా ఆడారని పలు రకాలుగా కామెంట్లు చేస్తున్నారు. 66 ఏళ్ల వయసులో కూడా అద్భుతంగా ఆడారని అంటున్నారు. అంతకుముందు డ్యూరాండ్ కప్ ఫుట్‌బాల్ ట్రోఫీలను రాష్ట్రపతి ఆవిష్కరించారు. ఈ టోర్నీకి ఇది 133వ ఎడిషన్. జూలై 27 నుంచి కోల్‌కతాలో ఈ పోటీలు ప్రారంభం కానున్నాయి. పద్మ అవార్డు గ్రహీతల కోసం ఆమె కహానీ-మేరీ కహానీ ఉపన్యాస సిరీస్‌లో భాగంగా, పద్మశ్రీ, పద్మభూషణ్ అవార్డులు పొందిన భారతీయ క్రీడాకారిణి సైనా నెహ్వాల్, రేపు రాష్ట్రపతి భవన్ కల్చరల్ సెంటర్‌లో ప్రసంగం, ప్రేక్షకులతో సంభాషించనున్నారు.

## సుప్రీంకోర్టులో మల్టీ ఫెసిలిటీ సెంటర్‌ను ప్రారంభించిన సీజేఐ



ఢిల్లీ : సుప్రీంకోర్టులో మల్టీ ఫెసిలిటీ సెంటర్‌ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్ర చూడ్ గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, సీనియర్ న్యాయ వాది కపిల్ సిబల్ సహా పలువురు సీనియర్ న్యాయ వాదులు పాల్గొన్నారు. అనంతరం సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ మాట్లాడుతూ ఫెసిలిటీ సెంటర్ నిర్మాణంతో ప్రజలకు సులభంగా న్యాయం జరుగుతుందన్నారు. మల్టీ పర్పస్ సెంటర్ 'యాక్సెస్ టూ జస్టిస్ ఫర్ ఆల్' క్యాంపెయిన్‌లో భాగమని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆవరణలోని యూకో బ్యాంక్ ఎదురుగా ఉన్న సీ-ఇన్ గేటు సమీపంలో ఈ భవనాన్ని నిర్మించారు. ఫెసిలిటీ సెంటర్ నిర్మాణం వెనుక ప్రధాన ఉద్దేశం ఏంటంటే.. ప్రాసిక్యూటర్లు, న్యాయవాదులందరూ ఒకే చోట కేసులు నమోదు చేయడానికి, కేసులకు సంబంధించిన సమాచారాన్ని పొందేందుకు వీలుగా నిర్మించారు. దాంతో సేవల్లో నాణ్యత పెరుగనున్నది. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సీజేఐపై ప్రశంసలు కురిపించారు. ఆయన ఎప్పుడూ హడావుడిగా ఉంటారని తాను చెప్పగలనని.. ఆయన దేశంలోని న్యాయవాదులకు, కక్షిదారులకు ఏదో ఒకటి చేయాలనుకుంటున్నారని పేర్కొన్నారు. ఆయన వేగం, భవిష్యత్ గురించి ఆలోచనలను చూసి తాము ఆశ్చర్యపోయామని.. ఈ దేశ న్యాయ వ్యవస్థపై ఆయనకున్న నిబద్ధతకు ఈ ఫెసిలిటీ సెంటర్ ఓ ఉదాహరణ అని పేర్కొన్నారు.

## భగవద్గీతపై ప్రమాణం చేసిన యూకే ఎంపీ



లండన్: ఇటీవల ముగిసిన బ్రిటన్ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా అక్కడి పార్లమెంట్ దిగువ సభ అయిన హౌస్ ఆఫ్ కామన్స్‌లో భారత సంతతి హవా కొనసాగింది. మొత్తం 27 మంది చట్టసభకు ఎన్నికయ్యారు. వారిలో ఒకరైన శివాని రాజా ఎంపీగా ప్రమాణస్వీకారం చేసిన వీడియోను నెట్టింట్లో షేర్ చేశారు. తాను భగవద్గీతపై ప్రమాణం చేసినట్లు వెల్లడించారు. లై సెస్టర్ ఈస్ట్ నియోజకవర్గం నుంచి శివాని విజయం సాధించారు. ఆమె గెలుపుతో లేబర్ పార్టీకి గట్టిదెబ్బ తగిలింది. 37 సంవత్సరాలుగా ఆ స్థానం లేబర్ పార్టీకి కంచుకోట. ప్రస్తుత ఎన్నికల్లో భారత సంతతి నేత రాజేశ్ అగర్వాల్‌ను ఓడించి, ఆ కోటను ఈ కన్జర్వేటివ్ నేత బద్దలు కొట్టారు. ఈక్రమంలో ఎంపీగా ప్రమాణస్వీకారం చేసిన వీడియోను ఆమె ఎక్స్(ట్విటర్)లో షేర్ చేశారు. "లైసెస్టర్ ఈస్ట్‌కు ప్రాతినిధ్యం వహిస్తూ... పార్లమెంట్‌లో ప్రమాణం చేయడం గౌరవంగా భావిస్తున్నాను. రాజుకు విధేయతగా ఉంటానని గీతపై ప్రమాణం చేయడం గర్వంగా ఉంది" అని వ్యాఖ్యానించారు. గుజరాత్ మూలాలున్న ఈ 29 ఏళ్ల శివాని వ్యాపారవేత్తగా రాణిస్తున్నారు. ఇంగ్లాండ్, స్కాట్లాండ్, వేల్స్, నార్తర్న్ ఐర్లాండ్ వ్యాప్తంగా 650 పార్లమెంటు స్థానాలున్నాయి. ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మెజార్టీ మార్కు 326 సీట్లు కాగా లేబర్ పార్టీ 412 స్థానాల్లో గెలుపొందింది. కన్జర్వేటివ్‌లు కేవలం 121 చోట్ల విజయం సాధించారు. దాంతో రిషి సునాక్ అధికారాన్ని కోల్పోయారు. బ్రిటన్ నూతన ప్రధానిగా కీర్ స్టార్మర్ బాధ్యతలు స్వీకరించారు.

## బద్రీనాథ్‌లో చిక్కుకుపోయిన 2 వేల మంది యాత్రికులు



యూకే : ఉత్తరాది రాష్ట్రాలను గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. వర్షాలకు ఎక్కడి కక్కడ కొండచరియలు విరిగిపడుతుండటంతో కొండ రాష్ట్రాల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం ఉత్తరాఖండ్‌ను వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఈ వర్షాలకు ఎక్కడికక్కడ కొండ చరియలు విరిగిపడుతున్నాయి. దీంతో ముందు జాగ్రత్త చర్యగా అధికారులు 260కి పైగా రోడ్లు మూసివేశారు. చమోలి జిల్లాలో బుధవారం బద్రీనాథ్ యాత్రాస్థలిని కలిపే జాతీయ రహదారి పై భారీగా కొండ చరియలు విరిగిపడ్డారు. దీంతో ఆ రహదారిని కూడా అధికారులు మూసివేశారు. సుమారు 48 గంటల పాటు ఈ రోడ్డును మూసివేస్తున్నట్లు ప్రకటించారు. హైవే మూసివేతతో బద్రీనాథ్, జోషిమఠ్, నీతి, మన, తపోవన్, మలారి, లత, రాయిని, పాండుకేశ్వర్, హేమకుండ్ సాహిబ్‌లతో కనెక్టివిటీ తెగిపోయింది. సుమారు 2,000 మంది యాత్రికులు హైవేపై చిక్కుకుపోయారు. రహదారిని క్లియర్ చేసేందుకు బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్ అధికారులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. సుమారు 241 ఎక్స్‌కవేటర్లను అక్కడ మోహరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐదు జిల్లాల్లో భారీ వర్షాల హెచ్చరికల దృష్ట్యా ఛార్‌దామ్ యాత్రికులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## బీచ్ నుంచి 80 కిలోమీటర్లు కొట్టుకుపోయిన మహిళ

### – దాదాపు 36 గంటల పాటు.. తీరానికి చేరిన మహిళ



టోక్యో : జపాన్ తీరంలో ఓ మహిళ స్విమ్మింగ్ చేస్తూ బీచ్‌కు సుమారు 80 కిలోమీటర్ల దూరం కొట్టుకువెళ్లింది. అయితే ఆ మహిళను నౌకాదళానికి చెందిన కోస్టు గార్డు రక్షించింది. ఫ్రెండ్‌తో బీచ్‌కు వెళ్లిన ఓ 20 ఏళ్ల చైనా దేశీయురాలు .. నడుంకు రిబ్బర్ రింగ్ చుట్టుకుని.. సముద్రంలోకి ఈతకు దిగింది. అయితే సముద్ర అలల మధ్య ఆమె మరింత లోతుల్లోకి వెళ్లిపోయింది. ఈతకు వెళ్లిన అమ్మాయి మిస్సైనట్లు ఆమె ఫ్రెండ్ ఫిర్యాదు ఇచ్చాడు. దీంతో కోస్టుగార్డు హెలికాప్టర్లు సెర్చ్ ఆపరేషన్ మొదలు పెట్టాయి. దాదాపు 36 గంటల పాటు.. సుమారు రెండు రోజులు ఆమె ఆ సముద్రంలోనే తీరానికి దూరంగా కొట్టుకువెళ్లింది. రబ్బర్ రింగు ఉండడం వల్ల తీరానికి రావడం ఇబ్బందిగా మారినట్లు ఆమె చెప్పింది. బోసో ద్వీపకల్పం సమీపంలో ఆ మహిళను ఓ చిన్న బోటు గుర్తించింది. ఆ బోటుకు చెందిన ఇద్దరు సిబ్బంది సముద్రంలోకి దూకి ఆ మహిళను రక్షించారు.

టోక్యో సమీపంలో ఉన్న షిజువోకా ప్రావిన్సు నుంచి ఆ మహిళ మిస్సైంది. ఆమె పేరును అధికారులు వెల్లడించలేదు. రెండు రోజుల పాటు సముద్ర నీటిలో ఉన్న ఆమె పూర్తిగా డిహైడ్రేట్ అయ్యింది. కానీ స్పృహలోనే ఉన్నట్లు కోస్టుగార్డు అధికారులు తెలిపారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ ను పరిరక్షించడం మా బాధ్యత..

- విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు అవకాశమే లేదు.
- ఇక్కడ గమనించిన ప్రతి అంశాన్ని నోట్ చేసుకున్నా..
- ప్రధాని మోదీకి అన్ని విషయాలు వివరిస్తా.
- విశాఖ స్టీల్ ప్లాంట్ ను పరిరక్షించడం మా బాధ్యత..
- స్టీల్ ప్లాంట్ మూతపడుతుందని ఎవరూ ఆందోళన చెందవద్దు..

